17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం | 04 జనవరి 2024 | పేజీలు 14

## ప్రతిపక్షాల కుట్రలను
# తిప్పికొట్టండి

- రూ.3 వేలకు పింఛన్ పెంపుతో 66 లక్షల మందికి లబ్ధి
- లబ్ధిదారులతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం
- పింఛన్ పెంపు మహోత్సవాల్లో ఎమ్మెల్యే అనంత

- ప్రతి నెలా పింఛన్ కోసమే రూ. 2 వేల కోట్లు వెచ్చింపు
- సామాజిక పింఛన్లకు నాలుగున్నరేళ్లలో రూ.83526 కోట్లు ఖర్చు
- అనంతలో ప్రతి నెలా 28 వేలకు పైగా పింఛన్లు పంపిణీ
- సంక్షేమం, సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం
- మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకుందాం



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : పేదలకు మంచి చేయాలన్న ఆలోచనతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రం లోని అన్ని వర్గాలకు మేలు చేస్తుంటే ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు నిత్యం కుట్రలు చేస్తున్నాయని.. వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నగరంలోని కృష్ణకళామందిర్,

మిగతా 3లో





## రాజకీయ
# దురంధరుడు...
## పామిడి వీరాంజనేయులు !!

### పామిడి వీరగా జిల్లాలో ప్రత్యేక గుర్తింపు

- బీసీ సామాజిక వర్గానికి చెందిన బలమైన నాయకుడిగా ఎదిగి రాజకీయాల్లో రాణింపు
- ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంగా అడుగులు

ప్రజా ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేకతను చాటుకోవడమే ఆయన ప్రధాన లక్ష్యం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో బీసీ నాయకుల పేర్లను పరిశీలిస్తే వారిలో ప్రథమ స్థానంలో పామిడి వీరాంజనేయులు పామిడి వీర పేరు మొట్టమొదటిగా గుర్తిస్తారు. 1996లో రాజకీయ గురువు జెసి దివాకర్ రెడ్డి అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ అడుగులను వేశారు. టెలిఫోన్ అడ్వైజరీ బోర్డు మెంబర్గా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఆయన పనిచేశారు.



04 పేజీలో

## ఆట స్థలాన్నీ వదలని అక్రమార్కులు
# బరితెగించారు..!!

**826** సర్వే నంబర్లో ఒకటిన్నర ఎకరాకబ్జా

- అధికారపార్టీ కనుసన్నల్లో వెలుస్తున్న భవనాలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ముదిగుబ్బలో కబ్జారాయుళ్ల తీరిది



ధర్మవరం మేజర్ న్యూస్: అధికారం మనదేగా... మనల్ని ఎదిరించే ధైర్యం ఎవరికి ఉంది అన్న ధీమాతో బరితెగిస్తున్నారు కొందరు అధికార పార్టీ చెందిన నాయకులు. విద్యార్థులు చిన్నారులతోపాటు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా ఇండోర్ స్టేడియం నిర్మించడం కోసం మండల కేంద్రమైన ముదిగుబ్బ కస్తూరిబా పాఠశాల పక్కనే 826 సర్వే నెంబర్లో ఒకటిన్నర ఎకరాస్థలం కేటాయించారు.

03

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి
## చంద్రన్నకే
# సాధ్యం
### జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్

తాడపత్రి పట్టణంలోని వడ్లపాలెం 25, 26 వార్డులలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనవార్డులో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ద్వారా బిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి 15వేలు రూపాయలు చొప్పున, ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాల లోపు ప్రతి మహిళకు సంవత్సరానికి 15వేలు ఆర్థిక సాయం, యువతకు నిరుద్యోగ భృతి కింద ప్రతి నెల 3వేలు రూపాయలు, ఆడపడుచులు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం, పెరిగిన వంట గ్యాస్ ధరల భారం తగ్గించడానికి ప్రతి ఇంటికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ, లాంటి సూపర్ సిక్స్ పథకాలను వార్డులో ప్రజలకు వివరించారు.

మిగతా 02

## అర్హులందరికీ పెన్షన్ అందిస్తున్నది
# మన ప్రభుత్వమే!

- వాలంటీర్ వ్యవస్థ గొప్పది..
- పండుగలా పింఛన్ల పంపిణీ.. : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల జీవితాల్లో ఆనందం నింపడానికి సంక్షేమ పథకాలు అందుస్తున్నారని అందులో భాగంగా వైయస్ఆర్ పింఛన్ల కానుక రూ. 3,000 పెంచారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. మండలం పరిధిలో ని బూదేడు గ్రామ సచివాలయం ఆవరణల వైయస్సార్ పింఛన్ల కానుక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మండలంలోని పాత పెన్షన్లు – 7801..కొత్తగా మంజూరైన పెన్షన్లు-174.. మొత్తం-7975 ..కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, పింఛన్ కార్డు మరియురూ.3,000 అందజేశారు. వీటితో పాటు పాత లబ్దిదారులకు రూ.3,000 పింఛన్ అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన మాటను పూర్తిగా నిలబెట్టుకుంటూ పెన్షన్ మొత్తాన్ని ఏటేటా పెంచుకుంటూ ప్రస్తుతం ఉన్న రూ.2,750 జనవరి నుంచి

మిగతా 2లో



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పుట్టపర్తి మేజర్ న్యూస్: అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోవైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో లబ్ధిదారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమ మరియు అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా నవరత్నాల్లో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా ప్రభుత్వం ఆదుకుంటున్నదని, అర్హులందరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని సూచించారు. ప్రత్యేకించి వృద్ధులు మరియు వికలాంగులు, వితంతులు, ఒంటరి మహిళల కష్టాలు తీర్చడానికి ప్రభుత్వం సామాజిక భద్రత పెన్షన్ల మొత్తాన్ని పెంచిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం రూ . 82, 06, 90,000 ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. అలాగే వైయస్సార్ పెన్షన్ కానుక గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తికి సంబంధించి 2,74,839 మంది రూ .2750 నుండి రూ .3000 వరకు లబ్ధి పొందుతున్నారు.

మిగతా 03

# సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం

## బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర

### బాల సదన్ లో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మూఢనమ్మకాలను నిర్మూలించి... సమ సమాజ స్థాపన కోసం పాటుపడిన భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధిస్తామని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర అన్నారు.



సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం స్థానిక బాల సదన్ లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల నడుమ కేక చేసి, వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులకు టవల్స్, పండ్లు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర మాట్లాడుతూ... మహిళలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక రుగ్మతులపై సావిత్రిబాయి పూలే అలుపెరుగని పోరాటం చేశారన్నారు. ప్రతి మహిళ చదువుకోవడం ద్వారానే చైతన్యవంతులై కుటుంబాన్ని, సమ సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారన్నారు. భావితరాలకు ఆమె జీవిత పాఠాలను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని జోగి రాజేంద్ర అన్నారు. కార్యక్రమంలో రాయలసీమ జిల్లాల యువజన అధ్యక్షుడు జశ్వంత్ వ్యాస్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు చిట్రా నాగరాజు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు విష్ణు, జిల్లా ప్రధనకార్యదర్శి ఇమామ్ హుస్సేన్, యువజన విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి బాలు, నగర అధ్యక్షుడు అంకె తేజ, నగర యువజన అధ్యక్షుడు తలారి అంజి, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ బాబు గౌడ్, జిల్లా ప్రచరకార్యదర్శి కౌడికి మధు, బండి అరుణ్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి, అక్కిరాజు సాగర్, నగర ఉపాధ్యక్షులు భార్గవ్, మహేష్ ఆచారి, శాలివాహన వెంకటేష్, నరసింహులు, కార్తిక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ల ఆవిష్కరణ



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయం నందు ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ కాలమనిని పట్టిక మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి కాలమనిని పట్టికను ,మరియు డైరీ నీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం నందు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ క్యాడర్ నందు గ్రేడ్ 1 ప్రమోషన్ కొరకు తగు చర్యలు తీసుకోవాలని,మరియు 2014 తరువాత నియమితులైన కాంట్రాక్ట్ సిబ్బంది కి 100% గ్రాస్ సాలరీ వర్తింప చేయాలని కోరారు. మరియు ల్యాబ్ టెక్నీషియన్ లకు సంబంధించిన సెలవులు పై క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరడమైనది మరియు పీ హెచ్ సీ నందు ల్యాబ్ లకు సరఫరా చేసిన రిఏజెంట్స్ ను బద్ర పరచుటకు రిఫ్రిజిరేటర్ లను సరఫరా చేయాలని కోరడమైనది,ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా పాల్ రవి కుమార్, సుజాత రవిశంకర్,మరియు మలేరియా అధికారి ఒబులు, గిరిజా మనోహర్ రావు,,మరియు జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్ బాబు,సెక్రెటరీ వేణుగోపాల్ ,కోశాధికారి శ్రీనివాసులు,సుదర్శన్ శర్మ, మస్తాన్ వలీ,మధుబాబు,సుజాత,తనూజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు ఎన్ హెచ్ ఎం సిబ్బంది యొక్క కాలమనిని పట్టిక మరియు డైరీ ఆవిష్కరణ కార్యక్రమం కూడా జరిగినది,ఈ కార్యక్రమం లో జేఏసీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎస్ ఐ బాధ్యతలు స్వీకరణ



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల ఎస్ఐగా చంద్రశేఖర్ బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు. ఈయన జిల్లా కేంద్రంలోని నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ జిల్లా ఎస్పీ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు. పోలీసులు ఎస్ఐకి పుష్పగుచ్చాల తో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్ఐ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ సూచనలతో ముందుకెళ్లాలని తెలిపారు. శింగనమల పురవీధుల్లో తిరిగి ఊరిని పరిశీలించారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ను అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు.

# బిజెపి చేనేత మండల అధ్యక్షుడిగా సుధాకర్



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల బిజెపి చేనేత అధ్యక్షునిగా గుండా సుధాకర్‌ను నియమించారు. బుధవారం జిల్లా కన్వీనర్ పరిషత్ వారిచే నారాయణస్వామి సుధాకర్‌ను నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు, నాపై నమ్మకం ఉంచి నాకు మండల అధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషమని, చేనేతల కోసం కష్టపడతారని సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ప్రారంభం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణ నడిబొడ్డులో అంబేద్కర్ విగ్రహం ముందు మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం నుండి నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాఖ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి జే నరసయ్య అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్, ఈశ్వరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల నుండి పారిశుద్ధ కార్మికులు, ఇంజనీరింగ్ విభాగ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని రోజురోజుకు ఓ అబద్దాలు చెబుతూ తూతూ మంత్రాంగా చర్చలు జరపడం రాష్ట్ర మునిషిపాల్ అధికారులు, రాష్ట్ర మంత్రులు కాలం వెళ్లబుచ్చుతున్నారు. అందుకు నిరసనగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 30 వేల మంది పారిశుద్ధ, ఇంజనీరింగ్ విభాగ ఆఫీకాస్ వర్కర్లు సమ్మెలోకి పోవడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజా ప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి నిరవధిక సమ్మెను విరమింప చేయకపోతే ఏఐటియుసి ( జేఏసీ) ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు ఉదృతం చేస్తామని రాష్ట్ర అధికారులకు తెలియజేస్తున్నాము. అదేవిధంగా పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బంది కలిగిస్తున్నందుకు మమ్ములను తప్పు పట్టకూడదని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని గుర్తిస్తారని భావిస్తున్నామన్నారు. రేపటి నుంచి అనేక రకాల ఉద్యమాలు నిర్వహించబోతు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ పారిశుద్ధ కార్మిక సంఘం నాయకులు చిన్న, నాగరాజు, పెంచలయ్య, నరసింహులు, ఆంటోనీ, లక్ష్మన్న, రమేష్, రామాంజినమ్మ, మహాలక్ష్మి, లీలావతి, ఎల్లమ్మ మొదలగు కార్మికులు దీక్షల్లో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి మండల అధ్యక్షులు ప్రసాద్, పట్టణ మండల నాయకులు ఉమర్ భాష, నూర్, సూరి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.



# 'నాడు మాట ఇచ్చాడు' 'నేడు ఆ మాట నెరవేర్చాడు'

## రూ.3వేలు పింఛను పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గుంతకల్లు పట్టణంలో వైయస్సార్ పింఛన్ కానుక పెంపు రూ.3వేలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు 2019 ఎన్నికల హామీలో భాగంగా అవ్వ తాతలకు అందిస్తున్నటువంటి పింఛన్ పెంచుకుంటూ పెంచుకుంటూ పోతూ 3000 రూపాయలు అందిస్తానని అన్నాడని, పాదయాత్రలో ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ఈ రోజు 3000 రూపాయలు అవ్వ తాతలకు పింఛన్ అందిస్తున్నారని మాట ఇస్తే ఆ మాట కోసం ఎందాకైనా వెళ్లే వ్యక్తి మన జగన్ మోహన్ రెడ్డిని మీరందరూ మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ భవాని, వైస్ చైర్మన్ లు నైరుతి రెడ్డి, మైమున్, ఎంపిపి మాధవి, జెడ్పిటిసి కదిరప్ప, పట్టణ అధ్యక్షులు సుంకప్ప, అన్ని వార్డుల కౌన్సిలర్లు, వార్డుల ఇన్చార్జులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అవ్వ తాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ పెన్షన్ అందిస్తున్నది మన ప్రభుత్వమే!

మొదటి పేజీ తరువాయి

రూ.3,000 చొప్పున ఇస్తున్నారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా పింఛన్ల మంజూరుకు అప్పటి జన్మభూమి కమిటీ సభ్యులు ఇబ్బందులు పెట్టడాన్ని స్వయంగా తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే అవ్వాతాతల పట్ల మానవత్వాన్ని కనబరుస్తూ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలోనే విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ నెల నుంచి కొత్తగా మరో 841మందికి పింఛన్లు మంజూరు చేశారన్నారు. మొత్తంగా 45,261 వేల మందికి రూ. 13.558 కోట్లను విడుదల అయిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కనంపల్లి నరేందర్ రెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ బుధాడు గ్రామ సర్పంచ్ శివ రామాంజనేయులు, తాసిల్దార్ ఉషారాణి,ఎంపీడీవో విజయభాస్కర్, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మండల అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం, అభివృద్ధి చంద్రన్నకే సాధ్యం

మొదటి పేజీ తరువాయి

ప్రజా సంక్షేమ అభివృద్ధి ఒక చంద్రన్న కే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో చంద్రన్నకు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైస్ చైర్మన్లు, సరస్వతి, రహీమ్, కౌన్సిలర్స్ విజయకుమార్, తలారి అరుణ, రసూల్ బీ, మల్లికార్జున,రమాదేవి, రేష్మ పర్వీన్, తస్లిమా తాజ్, లక్ష్మీదేవి ,శేక్షావలి, తెలుగుదేశం పార్టీ నాయకులు , జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ ఆడిట్ అధికారులకు గుంతలు కనపడలేదా?

## గుంతలు తవ్వారు... మొక్కలు మరిచారు... ఎక్కడ పచ్చదనానికి చోటు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈరన్న పల్లె గ్రామం నుంచి కమలపాడు వరకు రోడ్డు ఇరువైపులా ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం రోడ్డు పక్కల గుంతల తొవ్వి వాటిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికారులు నాయకులు మరిచిపోవడం పర్యావరణానికి తూట్లు వచ్చినట్లు ఈ గుంతలే నిదర్శమని చెప్పవచ్చు ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటి పర్యావరణ కాలుష్య నివారణ చేపట్టాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది ప్రస్తుతం గుంతలు తవ్వారు, మొక్కలు మరిచారు. ఉపాధి హామీ పథకం కింద వాటిని ఏర్పాటు చేసి దాదాపుగా వందలాది మొక్కలు మొక్కల్ని నాటవలసిన అధికారులు పట్టించుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమే కాదు పర్యావరణానికి తూట్లు పరచడానికి అధికారులు ముందడుగులో ఉన్నారని చెప్పవచ్చు అదేమంటే వర్షాలు రావడం లేదు మొక్కలు చచ్చిపోతాయని అంటూ ఉపాధి హామీకి సంబంధించిన అధికారులు తెలుపుతున్నారు. ఏది ఏమైనా రోడ్డు ఇరువైపులా గుంతలు ఏర్పాటు చేసే మొక్కలు నాటకపోవడం అధికారుల నిర్లక్ష్యమా టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్ ఏపీవో నిర్లక్ష్యం ఎవరిది తప్పు ప్రభుత్వం నుంచి మొక్కలు రావడం తప్ప వచ్చిన వాటిని నాటకపోవడం తప్పు ఎక్కడ జరుగుతుంది. గుంతల తొవ్వి దాదాపుగా సంవత్సరం అవుతుంది ఇప్పటికే ఒక్క మొక్క నాటకపోవడం అధికారులను నిర్లక్ష్యాన్ని కాదు అర్థం అని చెప్పవచ్చు. సరే ఇది ఎలా ఉంటే నాయకులు ఏం చేస్తున్నారు కళ్ళు మూసుకున్నారా పచ్చదనానికి నాయకులు అడ్డుపడుతున్నారా గుంతలు తృవి వాటిని బిల్లులు కూడా మంజూరయ్యాయని చేశారు. మరి మొక్కలు నాటడానికి ఏ అధికారి ఏ నాయకుల అడ్డుపడుతున్నారు తెలియడం లేదు. పార్టీ డబ్బులు ఏమయ్యాయో తెలియడం లేదు. ఏమైనా అడుగుతే వర్షాల రావడంలేదని వాటివల్ల మొక్కలు నాటిన చనిపోతాయని టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎపిఓ చెప్పడం నిర్లక్ష్యానికి నిదర్శనం కావచ్చు, మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణ కోసం ప్రభుత్వం నీటిని సప్లై చేయడం కోసం డబ్బులు కూడా అందిస్తుంది మరి ఎక్కడ జరుగుతుంది సోషల్ ఆర్డిట్ ఎక్కడ ఉంది అధికారులు నిద్రపోతున్నారా సోషల్ ఆడిట్ అధికారులకు ఈ గుంతలు కనబడలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



## పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా బెలుగుప్ప మండలం నందు పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా జనవరి 2, 3 తేదీలలో బెలుగుప్ప గ్రామంలోని 276 పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఆకస్మిక తనిఖీ బెలుగుప్ప మండలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమాన్ని ప్రాంతీయ పశు వైద్యశాల, సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ శ్రీనివాస గుప్తా బెలుగుప్ప, గంగవరం, మరియు సీర్పి గ్రామాలలో బుధవారం నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వ్యాధి చికిత్సకంటే నివారణ చాలా ముఖ్యమని, గాలికుంటు వ్యాధి సోకిన పశువులు పునరుత్పత్తికి పనికిరావని మరియు సేద్యానికి కూడా పనిచేసే సామర్థ్యాన్ని కోల్పోతాయని కనుక ప్రతి రైతు తమ యొక్క పశువులకు ఈ టీకాను వేయించుకొని తమ పశువులు వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని రైతులకు సూచించారు. మండలంలో బుధవారం మొత్తము 655 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, పశువైద్యశాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఉద్యానశాఖ అధికారులకు పర్యటన



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగవరం, సీర్పి దుద్దేకుంట, గ్రామాల రైతులతో ఉద్యాన శాఖ అధికారులు కలిసి అరటి మరియు ఎండుమిరప పంటలను సందర్శించి, రైతులకు సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ ఉద్యాన శాస్త్రవేత్త (కేవీకే) మాట్లాడుతూ సీజనల్ వారీగా తెగుళ్ల వాటి యాజమాన్య పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించడం జరిగింది. అలాగే ఉద్యాన అధికారి కృష్ణ తేజ మాట్లాడుతూ ఉద్యాన శాఖ అమలు చేసే పథకాలు వాటి రాయితీలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగాధర్, (ప్రోగ్రాం అసిస్టెంట్ (కెవికె), ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ, ఆర్బికే అధికారులు, మూడు గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## జగనన్న ఆరోగ్య సురక్షను పర్యవేక్షించిన డియంహెచ్ఓ డాక్టర్ ఈ.బి.దేవి



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణం లోని. హమాలీ కాలనీ పట్టణ ఆరోగ్య. కేంద్రంలో జరిగిన "జగనన్న ఆరోగ్య సురక్ష. "రెండో విడత కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి . దేవి సందర్శించి వైద్య సిబ్బందికి తగుసూచనలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ రోజు 8 పట్టణ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతున్నదని. అన్ని క్యాంప్స్ నందు ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని. అలాగే భవిషత్ లో జరగబోవు హెల్త్ క్యాంప్స్ ను కూడా ఆయా ప్రాంత ప్రజలు ఉపయోగించు కోవాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వైద్య శిబిరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగయినా వైద్యం. అందించాలని. వైద్య సిబ్బందికి తెలిపారు .ప్రజల దగ్గరకి వైద్య సేవలు తీసుకొని పోయి వైద్యం అందించడమే ప్రభుత్వ దేయమని తెలిపారు కావున ప్రతి వైద్య ఉద్యోగి చిత్తశుద్ధితో సేవలు అందించాలని కోరారు. ఈ రోజు 8 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్స్ నందు. మొత్తం 3332 మంది వైద్య సేవలు పొందగా అందులో స్త్రీలు 1743 మంది పురుషులు 1589 మంది ,కాగా 14 మందిని మెరుగయినా వైద్య సేవలు కోసం రేపెర్ చేయడం జరిగింది.

## వైయస్సార్ పెన్షన్ రూ. 3వేలకు పెంపు హర్షణీయం

రాయదుర్గం టౌన్ న్యూస్ : కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ గ్రౌండ్లో వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం పాల్గొని లబ్ధిదారులకు పెంచిన రూ. 3,000 సొమ్మును పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా అర్హులైన 1,17,161 మందికి పెన్షన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని రాయదుర్గం మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ మునిసిపల్ చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప, వార్డ్ కౌన్సిలర్లు గౌని లావణ్య , శారద , పద్మజ , పట్టణ కన్వీనర్ అరవా శివప్ప , వార్డు ఇన్చార్జిలు పోరాళ్ళు శివ , గౌని శ్రీరామ్ రెడ్డి , నిజాముద్దీన్ , రామాంజనేయులు , నాగేంద్ర గారు ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ కార్యక్రమాన్ని వీక్షించారు.



# ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టండి

మొదటి పేజీ తరువాయి



సోమనాథ్‌నగర్‌లోని రజక కమ్యూనిటీ హాల్‌లో బుధవారం పింఛన్ పెంపు మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెంచినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 39 లక్షల మందికి మాత్రమే పింఛన్లు అందేవని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అర్హతే ప్రామాణికంగా పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల మందికి పింఛన్లు అందిస్తూ ప్రతి నెలా రూ.2 వేల కోట్ల వరకు ఖర్చు చేస్తున్నామని అన్నారు. నాలుగున్నరేళ్లలో సామాజిక పింఛన్ల కోసం రూ. 83,520 కోట్లు వెచ్చించామన్నారు. జగన్ సీఎం అయ్యాక సంక్షేమ పథకాల ద్వారా రూ. 2.46 లక్షల కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖతాల్లో జమ చేశామని తెలిపారు. డీబీటీ, నాన్ డీబీటీ కింద ఏకంగా రూ.4 లక్షల కోట్లకు పైగా అందించినట్లు చెప్పారు. అనంతపురం నియోజకవర్గంలో ప్రతి నెలా 28 వేల మందికి పింఛన్లు అందిస్తున్నామన్నారు. సీఎం జగన్ పాలన చరిత్రలో నూతన అధ్యాయమని అభివర్ణించారు. ప్రతి క్షణం పేదల కోసం జగన్ ఆలోచన చేస్తుంటే టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఏనాడూ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదని అన్నారు. కేవలం నాలుగున్నరేళ్లలోనే సీఎం జగన్ సంక్షేమ విప్లవం సృష్టించారని తెలిపారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి తర్వాత ఇంతటి సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమేనని చెప్పారు. ఎంతో రాజకీయ అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబు పేరు చెబితే పేదల కోసం తెచ్చిన ఒక్క పథకం కూడా గుర్తుకు రాదని తెలిపారు. జగన్ సంక్షేమ పాలన చూసి ఎల్లో మీడియా ఓర్వలేకపోతోందని, అందుకే నిత్యం దుష్ప్రచారం చేస్తూ అసత్య కథనాలు ప్రచురిస్తోందని మండిపడ్డారు. మనం బాగుండాలన్నా.. మన పిల్లల భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలన్నా అది జగన్‌తోనే సాధ్యమని చెప్పారు. ప్రతిపక్షాలు ఎవరితో పొత్తులు పెట్టుకున్నా తమ పొత్తు మాత్రం ప్రజలతోనే ఉంటుందని స్పష్టం చేశారు. అనంతపురంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరిగిందని చెప్పారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమం, అనంతపురం అభివృద్ధి జరగాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. అంతకుముందు లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పొరేటర్లు సాకే చంద్రలేఖ, రాజేశ్వరి, సుమతి, వై.లక్ష్మీదేవి, ఎం.దేవి, లీలావతి, రామాంజినమ్మ, సుజాత, సైఫుల్లా బేగ్, గురుశేఖర్ బాబు, రహంతుల్లా, ఇషాక్, సంపంగి రామాంజనే యులు, శ్రీనివాసులు, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర రెడ్డి, వైసీపీ సాంస్కృతిక విభాగం రీజనల్ ఇన్‌చార్జ్ రిలాక్స్ నాగరాజు, జేసీఎస్ కన్వీనర్ లక్ష్మన్న, వైసీపీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, నాయకులు దాదా ఖలందర్, దాదు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బరితెగించారు..!!

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వంలో ఇండోర్ స్టేడియం కోసం రూ.1కోటి52 లక్షలు నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ మారడంతో పనులు ఆదిలోనే ఆగిపోయాయి. వైసిపి ప్రభుత్వం ఇండోర్ స్టేడియం నిర్మాణంపై శ్రద్ధ పెట్టకపోవడంతో కేటాయించిన స్థలం ఖాళీగా నిలిచిపోయి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. అయితే ఎప్పటికైనా కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు అనువైన స్థలంగా ఉంటుందని భావించిన ఆ పాఠశాల ప్రిన్సిపల్ వాటిని అన్యాక్రాంతంకాకుండా కాపాడుకుంటూ వచ్చింది. ఏడాది క్రితం ఆ ప్రిన్సిపల్ బదిలీ కావడంతో ఆమె స్థానంలో వచ్చిన ప్రిన్సిపాల్ ఆ స్థలం పట్ల శ్రద్ధ చూపకపోవడం వల్ల వైసిపి చేతులు కొందరు ఆ స్థలంపై కన్నేశారు. కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు స్థలాన్ని కబ్జా చేసి తమ అనుచరులకు దోచి పెట్టారు. పునాదులవరకు నిర్మించి కొంతకాలం వేచి చూసిన అనంతరం ప్రస్తుతం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఇండోర్ స్టేడియం కలగా మారిపోగా దాదాపు రూ.12 కోట్లు విలువైన ఆస్తి కబ్జా కోరుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. ప్రభుత్వ స్థలాలు యదేచ్ఛగా ఆక్రమిస్తున్న ఏ అధికారి కూడా పట్టించుకోకపోవడంతో అక్రమార్కుల పాలిట ప్రభుత్వ భూములు కల్పతరువుగా మారాయి.

### అధికార పార్టీ కనుసన్నల్లోనే సాగుతున్న దందా..

ప్రభుత్వ భూములు అంటేనే అధికార పార్టీ నాయకులకు మా సొంత భూములే అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కడ ఖాళీ భూములు కనపడితే చాలు ఎప్పుడెప్పుడు కబ్జా చేసేద్దామా అన్న ఆలోచనలోనే ఉంటారు. తాజాగా ముదిగుబ్బలోని కస్తూరిబా స్కూలు పక్కనే ఉన్న ఒకటిన్నర ఎకరా స్థలాన్ని దర్జాగా దోచేసి అందులో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నారు. ఇదేమని అడిగే నాథుడే లేకపోవడంతో వారి కబ్జాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ప్రభుత్వ ఉపయోగాలకు కేటాయించిన భూములను దోచుకుంటూ పోతే భవిష్యత్తు తరాలు భూములు లేక ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందోనన్న విషయాన్ని కూడా గ్రహించకపోవడం వారి అవివేకానికి నిదర్శనంగా నిలుస్తోందని విమర్శిస్తున్నారు.

### అధికారులూ... ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడండి..

భవిష్యత్తులో విద్యార్థుల్లో ఆటలు నేర్చుకోవడానికి ఉపయోగంగా కేటాయించిన ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడాలని పలువురు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధికారులను అభ్యర్థిస్తున్నారు. ఆటల పోటీల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కూడా పెంపొందించుకోవడానికి వీలవుతుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు కేటాయించిన స్థలాన్ని కూడా కబ్జా చేయడం ఏమిటంటే పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది కబ్జా చేస్తే ఆ పాపం ఊరికే పోదంటూ పలువురు శాపనార్థాలు పెడుతున్నారు.

### కబ్జా చేసిన స్థలం విలువ రూ. 10 కోట్లు పైగానే..

ముదిగుబ్బలోని కస్తూరిబా స్కూలు పక్కన అత్యంత విలువైన భూమి కబ్జా గురి కావడంతో రూ.10 కోట్ల పైగా ప్రభుత్వం కోల్పోవాల్సి వచ్చింది. కబ్జారాయుళ్ల వల్ల అటు ప్రభుత్వానికి నష్టం ఇటు విద్యార్థుల ఆట పాటలకు దూరం కావలసి వచ్చింది. కబ్జా చేయడం వల్ల భవిష్యత్తులో అదే స్టేడియం నిర్మించాలంటే స్థలం దొరకని పరిస్థితి అక్కడ నెలకొంది.

### పట్టించుకోని అధికారులు..

ప్రభుత్వ భూములు యథేచ్ఛగా కబ్జా కురుస్తున్న వాటిని అరికట్టడంలో అధికార యంత్రంగా పూర్తిగా విఫలమవుతున్నారు. అధికార పార్టీ ఆగడాలను బెదిరించలేక కొందరు వినకుండా పోతే మరికొందరు మాత్రం వారితో చేతులు కలిపి ఆ కబ్జాలో బాగా పంచుకుంటున్నారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. నీతి నిజాయితీగా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆట స్థలాన్ని కేటాయించిన భూమిని స్వాధీనపరచుకొని తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

అలాగే 3309 మంది కొత్తగా పెన్షన్ కానుక ద్వారా లబ్ధి పొందడం జరుగుతున్నదన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రిబోర్డు చైర్మన్ అవుటాల రమణారెడ్డి, రాష్ట్ర వక్కలి కార్పొరేషన్ చైర్మన్ డా.నళిని, డిఆర్ డి ఏ పిడి నర్సయ్య, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి శివారెడ్డి, డీపీఎం రామ్మోహన్, పెన్షన్ విభాగం ఏపీఎం శివమ్మ, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

**ANANTAPURAMU-HINDUPUR URBAN DEVELOPMENT AUTHORITY (AHUDA)**

**e-Procurement Tender Notice**

Tender Notice No : 30/2023-24, తేది : 29-12-2023 అహుడాపరిధి నందు చేపట్టబోవు పనికి గాను CFMS ద్వారా బిల్లును చెల్లించుటకు ఆన్‌లైన్ టెండర్లను స్వీకరించబడును. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును. Mobile No. 9381915699.

Sd/- Vice-Chairperson
AHUDA, Anantapuramu

# ఇందిరా నగర్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన నగర మేయర్

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగర పరిధిలో ఉన్న ఇందిరానగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ను నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం బుధవారం పరిశీలించారు. డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి లతో కలిసి ఆయన తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష-2 నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా వైద్య విద్యకు ప్రాధాన్యత కల్పించలేదని జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు. ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సైపుల్ల బేగ్, ఇసాక్ మదిని, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# పండుగలా పింఛన్ల పంపిణీ

## ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



**శింగనమల మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల జీవితాల్లో ఆనందం నింపడానికి సంక్షేమ పథకాలు అందుస్తున్నారని అందులో భాగంగా వైయస్ఆర్ పింఛన్ల కానుక రూ. 3,000 పెంచారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శింగనమల మండల పరిషత్ కార్యాలయంలో కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, పింఛన్ కార్డు, రూ.3,000 లను బుధవారం ఎమ్మెల్యే అందజేశారు. వీటితో పాటు పాత లబ్ధిదారులకు రూ.3,000 పింఛన్ అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఎన్నికల ముందు ఇచ్చిన మాటను పూర్తిగా నిలబెట్టుకుంటూ పెన్షన్ మొత్తాన్ని ఏటేటా పెంచుకుంటూ ప్రస్తుతం ఉన్న రూ.2,750 జనవరి నుంచి రూ.3,000 చొప్పున ఇస్తున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ నెల నుంచి కొత్తగా మరో 841మందికి పింఛన్లు మంజూరు చేశారన్నారు. మొత్తంగా 45,261 వేల మందికి రూ. 13.558 కోట్లను విడుదల అయిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి ఎంపీపీ యోగేశ్వరి ఎంపీడీవో నిర్మల కుమారి డాక్టర్ శివ శంకర్ రెడ్డి ఎన్ వి నారాయణ నాగ వర్ధన్ రెడ్డి సర్పంచ్ నాగమునెమ్మ నాటక అకాడమీ చైర్మన్ ప్రమీల బండి లలిత కళ్యాణి వైయస్సార్ సిపి మహిళా కార్యదర్శి మట్లగొంది శివమ్మ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మండల అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










# రాజకీయ దురంధరుడు..

**మొదటి పేజీ తరువాయి**

రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునే ముందే ఎన్ ఎస్ యు ఐ యూనియన్ సెక్రటరీగా ఆర్ట్స్ కళాశాల ఎన్నికలలో పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమిని చవి చూసారు. అనంతరం 96 లో కాంగ్రెస్ పార్టీలో చేరి యూత్ కాంగ్రెస్ నేతగా గుర్తింపును సాధించుకున్నారు. 2001 నుంచి 2006 వరకు పామిడి మండల జడ్పిటిసిగా వ్యవహరించారు. జడ్పిటిసిగా పోటీలో ఆనాడు తెలుగుదేశం పార్టీ తరపున చైర్మన్ అభ్యర్థిగా ఉన్న ఆంజనేయులు గౌడ్ను ఓడించి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారు. జడ్పీ చైర్మన్ రేస్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బావమరిదిని ఓడించి జిల్లాలో రాజకీయ మలుపు తిప్పిన వ్యక్తిగా ఆయన చరిత్ర సృష్టించారు. ఆనాటి నుంచి నేటి వరకు బీసీలకు అన్ని విధాలుగా అండగా నిలిచిన వ్యక్తిగా జిల్లాలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు.



2009 ఎన్నికలకుమునుపు పామిడి మండలం సగభాగం ఉరవకొండ నియోజకవర్గంలోని సగభాగం తాడిపత్రి నియోజకవర్గంలోనూ మిళితమై ఉండేది. 2009 తర్వాత నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో పామిడి మండలాన్ని మొత్తం గుంతకల్లు నియోజకవర్గంలో భాగం చేశారు. జెసి వర్గంగా ఉన్న ఆయన తన ప్రత్యేకతను చాటింపు కోసం అది ఒక అవకాశం గా మారింది.

### అనేక సేవా కార్యక్రమాలతో గుర్తింపు

రాజకీయ నేపథ్యం.. సేవా తత్పరుడు కావడంతో ప్రజలకు సేవ చేయాలన్న దేశంతో రాజకీయ రంగ ప్రవేశం చేసి అనేక సేవా కార్యక్రమాల ద్వారా

### కుటుంబ నేపథ్యం

తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని పెద్దవడుగూరు మండలం చిన్నవడుగూరు గ్రామానికి చెందిన సంజప్ప అచ్చమ్మల ఆరవ కుమారుడు పామిడి వీరాంజనేయులు ఆయన సోదరుడు రామాంజనేయులు మాజీ ప్రధానోపాధ్యాయుడిగా పామిడి మండలంలో విద్య ద్వారా సేవలు అందించారు. మండల వ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు ఎలాంటి సహకారం కావాలన్నా ఆయన వద్దకు చేరేవారు. విద్యాపరంగా రాజకీయపరంగా చిన్నపాటి అంశాలకు సంబంధించి ఆయన పెద్ద మనిషిగా వ్యవహరించే తీరుతో ఆయననే ఆదర్శంగా తీసుకొని రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు వెనుతిరిగి చూసుకున్న దాఖలాలు లేవు. నేటికీ ఆ ప్రాంతంలో ఆపన్నహస్తం కోసం ఎదురుచూసే వారికి ఆయన అన్ని విధాలుగా అండగా నిలుస్తారని పెద్ద ఎత్తున చర్చ సాగుతుంది.

అటు పామిడి ఇటు అనంత పురం పరిధిలో అనేక కార్యక్రమాలను ఆయన ముందుండి నడిపిస్తుంటారు.. వీటిలో భాగంగా రక్తదాన శిబిరాలు, కంటి చికిత్సలు, గుండె ఆపరేషన్లకు సంబంధించిన క్యాంపులు, గర్భిణీలకు ప్రత్యేక క్యాంపు కార్యక్రమాలను నిర్వహించి వాటి ద్వారా సేవకు ప్రతిరూపంగా మారారు. వైయస్సార్ జయంతి, వర్ధంతి సమయంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం. జగనన్న పుట్టినరోజు సందర్భంగా అనేక సేవ కార్యక్రమాలను చేయడం ఆనవాయితీగా చేసుకున్నారు. వీటితోపాటు దుస్తుల పంపిణీ చీరల పంపిణీ వంటివి సాధారణంగా చేసేటటువంటి దయాగుణం గల గొప్ప వ్యక్తిగా ఆయన గుర్తింపును సాధించుకున్నారు.

### చట్టసభలలో ప్రాతినిధ్యమే లక్ష్యం

తాను చేస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా చట్ట సభలకు అవకాశం రావడమే తరువాయి ఇందులో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం పరిధిలో పరిశీలనలో ఉన్న పేర్లలో ఈయన పేరు ప్రధానంగా వినిపిస్తోంది. జిల్లాలో బీసీ సామాజిక వర్గంలో బోయ కురుబలది ప్రధాన పాత్రగా చెప్పవచ్చు. ఇందులో భాగంగానే ఇప్పటికే కురుబ కులానికి సంబంధించిన ఒక ఎంపీ 2 ఎమ్మెల్యేలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. తర్వాతి సినిమా భాగంగా ఉన్న బోయలకు ఒక ఎంపీ ఒక ఎమ్మెల్యే సీట్లు ఖరారు చేయగా మరో ఎమ్మెల్యే స్థానంలో కోయలకు అవకాశం కల్పిస్తున్నారని అందులో ఈయన పేరు ప్రధానంగా వినిపిస్తుందని చర్చ సాగుతోంది. బోయ సామాజిక వర్గం మాత్రమే కాకుండా బీసీలలో కూడా ఈయనకు ప్రత్యేక గుర్తింపు ఉండడంతో నియోజకవర్గ పరిధి కాకుండా పార్లమెంట్ పరిధిలో కూడా ఈయన పేరును పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అత్యధికంగా కళ్యాణదుర్గం గుంతకల్లు రాప్తాడు హిందూపురం ప్రాంతాలలో బోయలు అధికంగా ఉన్నారు. వీటితోపాటు జిల్లాలో అధిక భాగం బోయలు ఉండడంతో ఆ సామాజిక వర్గం వైపునకు రాజకీయ పార్టీలు తమ రాజకీయ అడుగులను వేస్తున్నాయి.

### 2011లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు చూపు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడిచేందుకు ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 2011లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ని స్థాపించారు. ఆనాటి నుంచి నేటి వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను స్వీకరించి వాటికి సార్ధకతను చేకూర్చారు. తొలినాళ్లలో యూత్ జిల్లా అధ్యక్షుడిగా 2011 నుంచి 16 వరకు పార్టీకి సేవలు అందించారు. 16 నుంచి గడిచిన మూడు నెలల వరకు ఆయన బీసీ అధ్యక్షుడిగా వ్యవహరించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అనేక కార్యకలాపాలను నిర్వహించి పార్టీ విజయ దంక ముగించడంలో ఆయన తన ప్రత్యేక గుర్తింపు తెచ్చారు.



### 2019లో ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా ఎంపిక



ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం డిసెంబర్లో అందించిన తొలి నామినేటెడ్ పదవి పామిడి వీర ఏడిసిసి బ్యాంక్ చైర్మన్గా తొలి అవకాశాన్ని కల్పించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఎడిసిసి బ్యాంకుకు తొలి బీసీ నాయకుడిని చైర్మన్ గా నియమించి రాష్ట్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీల పట్ల తనకున్న ప్రేమ ఆప్యాయతలను చాటుకున్నారు. వందేళ్ళ చరిత్ర కరిగిన ఎడిసిసి బ్యాంక్ చరిత్రలో ఏనాడు కూడా బీసీ నాయకులకు చైర్మన్ పదవిని అందించిన దాఖలాలు లేవు. అలాంటి తరుణంలో 101 వ సంవత్సరంలో తొలి బీసీ చైర్మన్గా పామిడి వీరాంజనేయులుకు అవకాశం దక్కింది. ఆయన తరువాత 2021లో ఆయన కుమార్తె ఎం లిఖితకు అవకాశం కల్పించారు. రాష్ట్రంలో ఉన్న 13 కేంద్ర సహకార బ్యాంకులలో చైర్మన్ లను మార్పు చేయగా గత నాలుగు నరేళ్ళ నుంచి వీరికి అవకాశం కల్పించారు. బ్యాంకు పరిధిలో అత్యున్నత స్థాయికి బ్యాంకు చేర్చడంలో వీరి పాత్ర చాలా కీలకంగా ఉండడంతో వీరిని పదవీ కాలాన్ని ప్రతి సారి పొడిగిస్తున్నారు.





## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన పెండ్యాల శ్రీలత దంపతులు..



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను బుధవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్రంలో కార్యాలయంలో ఆ పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, భర్త పెండ్యాల హరి, కుమారుడు పెండ్యాల మౌనేష్‌లు పుష్పగుచ్చాలు అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నాదెండ్ల మనోహర్‌తో ప్రస్తుత రాజకీయ పరిస్థితు లపై చర్చించారు.జనసేన పవన్ కళ్యాణ్ ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతం, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాదెండ్ల మనోహర్ పెండ్యాల దంపతులకు సూచించారు.

## టిడిపి అనంతపురము ఎంపీ టికెట్ కురుబలకే కేటాయించాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా వైకాపా మాజీ మంత్రి శంకర నారాయణకు ఇవ్వడం హర్షనీయమని, టిడిపి కూడా అనంతపురము ఎంపీ టికెట్‌ను కురుబలకే కేటాయించాలని కురుబ సంఘం రాష్ట్ర యువత అధికార ప్రతినిధి కురుబ నారాయణస్వామి డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురము జిల్లాలో అత్యధికంగా కురుబల జనాభా ఉందని, రాజకీయ పార్టీలు ఎంపీ, ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎంపీ అభ్యర్థితో పాటు అనంతపురము పార్లమెంట్ పరిధిలోని ఒక ఎమ్మెల్యే సీటు కురుబలకు వైకాపా కేటాయించాలన్నారు. టిడిపి పార్టీ కూడా అదే తరహాలో ఒక ఎంపీ, ఎమ్మెల్యే సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా నాయకులు బండి లక్ష్మన్న, బ్యాల్ల రాముడు, మైలాగాని సుధాకర్ ,లోలూరు నారాయణస్వామి, లాయర్ గోపాల్‌లు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్న : దుద్దుకుంట



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక సత్యమ్మ గుడి సర్కిల్లో పెంచిన 3000 రూపాయల పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మూడు వేల రూపాయలు పెన్షన్ ఈరోజు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అలాగే వైసిపి కార్యాలయంలో పుట్టపర్తి గ్రామీణ ప్రాంతాలకు చెందిన పెన్షన్ దారులకు పెంచిన 3000 రూపాయలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్లు శ్రీ లక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, అగ్రి బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, కౌన్సిలర్లు సాయిగీత, చెరువు భాస్కర్ రెడ్డి, సూర్య గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు...

రామగిరి మేజర్ న్యూస్: మండలంలోని నసనకోట గ్రామంలో బుధవారం భజన బృందం సహాయంతో గ్రామ ప్రజలు గ్రామమంతా అయోధ్య రాముల వారి పూర్ణ కుంభంతో రాములవారి చిత్రపటంతో ఎంతో సంతోషంతో ఊరంతా ఊరేగిస్తూ ప్రతి ఇంటికి అక్షింతలతో పాటు అయోధ్య రాముని ప్రాణప్రతిష్ట ఆహ్వాన పత్రం ఒక ఫోటోను పంపిణీ చేసి ఆ అక్షింతలు యొక్క విశిష్టతను గూర్చి అవి ఎలా ఉపయోగించుకోవాలో వివరంగా తెలపడం జరిగింది.



# నూతన సంవత్సర కానుక.. వైఎస్సార్ పెన్షన్ల పెంపు

**– రూ. 3 వేలకు పెన్షన్ల పెంపు వల్ల జిల్లాలో 2.31 లక్షల మందికి లబ్ధి – జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పెన్షన్ల పెంపు ద్వారా ప్రజలకు నూతన సంవత్సర కానుక ఇచ్చారని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు.బుధవారం అనంతపురం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్ లో ఉన్న పాపంపేటలో నిర్వహించిన పెన్షన్ పెంపు మహోత్సవాల్లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డిసిసిబి చైర్ పర్సన్ లిఖిత, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, అహుడా చైర్ పర్సన్ మహాలక్ష్మి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాలో 3 వేల రూపాయలకు పెన్షన్ల పెంపు వల్ల 2.31 లక్షల మందికి మేలు చేకూరుతోందని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. జనవరి నెలలోనే వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలను అమలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం సంక్షేమ క్యాలెండర్ ను ఇచ్చి ప్రతినెల 3 నుంచి 5 పథకాలకు సంబంధించిన కార్యక్రమాలను పెడుతున్నారన్నారు. ఇంతకు ముందు కార్యక్రమాలు అమలు తక్కువగా ఉండేదన్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ఎల్లప్పుడూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం ద్వారా లబ్ధిదారులు లబ్ధి పొందాలన్నారు. పెన్షన్ల పెంపు, జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2 కార్యక్రమం, ఆరోగ్యశ్రీ కింద 25 లక్షలకు పెంచి చికిత్సలు అందించడం, ఇందుకు సంబంధించిన కార్డుల పంపిణీ కార్యక్రమంతోపాటు ఒకేసారి మూడు రకాల పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం, నాడు – నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధి, తదితర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని రాష్ట్రాన్ని విద్యా, ఆరోగ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసింది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. వాలంటీర్ల ద్వారా పెన్షన్ దారుల ఇళ్ల వద్దకే ఉదయమే పెన్షన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. సీఎం జగనన్న పెన్షన్ కింద ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒక లక్ష 20 వేల కోట్లు లబ్ధిదారుల చేతుల్లోకి చేర్చారన్నారు. జగన్ ప్రతినిధులుగా వాలంటీర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రంలో 66 లక్షల పెన్షన్లు అందిస్తున్నారన్నారు. 3,000 రూపాయలకు పెన్షన్ పెంచడం ద్వారా పేదలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో 49,000 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు అందిస్తుండడం జరుగుతోందని, నియోజకవర్గంలో 90 వేల కుటుంబాలు ఉండగా, ప్రతి మూడు ఇళ్లలో రెండు ఇళ్లకు పైబడి పెన్షన్లు రావడం జరుగుతోందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్నారని తెలిపారు.ఈ సందర్భంగా పెన్షన్ల పెంపు



లోగోను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ తదితరులు ఆవిష్కరించారు. అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ పెంపు మెగా చెక్కును అందజేశారు. అంతకుముందు ఆలమూరులో గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు కోసం 11.35 ఎకరాల భూమికి సంబంధించిన జీవోను విడుదల చేయడం జరిగిందని సబికులకు చూపించారు. ఈ సందర్భంగా గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా 4 వేల మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భూమి మంజూరుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో భాగంగా డ్వాక్రా సంఘాల మహిళల కోసం 25 గ్రామాల్లో గ్రామ సమైక్య భవనాలను నిర్మించేందుకోసం దాతల సహకారంతో తోపుదుర్తి కుటుంబం అందించిన 38 లక్షల విరాళాలకు సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డీఆర్డీఏ పీడీకి ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీపీ, సర్పంచులు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అయా శాఖాల అధికారులు, ప్రజాప్రతినిధులు, పెన్షన్ దారులు, పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే..

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి ఈశ్వర్ రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. కుటుంబ సభ్యులు సమస్యను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టికి తీసుకురావడంతో స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ. 1.50 లక్ష ను మంజూరు చేయించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.



# ధర్మవరం కోసం ప్రత్యేకంగా మ్యానిఫెస్టో

**– అందుకే 5రోజుల పాటు పట్టణంలో పాదయాత్ర**

**– ప్రతి వార్డులో గల సమస్యలు తెలుసుకుంటాం**

**– పాదయాత్రను ప్రారంభించిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ధర్మవరం పట్టణం కోసం ప్రత్యేకంగా ఒక మ్యానిఫెస్టో రూపొందిస్తున్నట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. పట్టణంలోమొత్తం ఐదు రోజుల పాటు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బుధవారం రోజు పట్టణంలోని శివానగర్ లో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 7వ వార్డులో లాంఛనంగా పాదయాత్రను ప్రారంభించారు. అలాగే స్థానిక నాయకులు కార్యకర్తలతో బాబు ష్యూరిటీ–భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓ వైపు సమస్యలు తెలుసుకుంటూ మరోవైపు మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. కాలనీలో ఏ సమస్యలు ఉన్నాయి.. వాటిని పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి.. వాటికి ఎంత వరకు వ్యయం కావచ్చు.. ఇలాంటి అంశాలన్నీ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని మినీ మ్యానిఫెస్టోని రూపొందించారన్నారు. అదే స్ఫూర్తితో స్థానికంగా ఉన్న సమస్యల మీద కూడా మ్యానిఫెస్టోను రూపొందించుకుంటున్నట్టు తెలిపారు. ఇదేదో నలుగురు నాయకులను పిలిచి మాట్లాడి తయారు చేయడం లేదని.. స్థానికంగా ప్రతి కాలనీకి వెళ్లి అక్కడ సమస్యలు తెలుసుకున్న తర్వాత మాత్రమే మ్యానిఫెస్టో రూపొందిస్తున్నట్టు వివరించారు. గురువారం ఉదయం 9 గంటలకు గుట్టకిందపల్లి సెంటర్ నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని.. అలాగే 5వ తేదీ శాంతి నగర్ గ్యాస్ గోదాం నుంచి, 6వ తేదీ పోతుకుంట రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి ఆలయం వద్ద నుంచి, 7వ తేది కన్యకఊపరమేశ్వరి ఆలయం నుంచి, 8వ తేది యాదవ వీధి ఈశ్వరుని గుడి వద్ద నుంచి ప్రారంభమవుతుందన్నారు. మొత్తం 40 వార్డుల్లోనూ ఈ పాదయాత్ర ఉంటుందన్నారు. 8వ తేదీ ధర్మవరం పట్టణంకు తాము ఏం చేయబోతున్నామన్నది ప్రకటిస్తామన్నారు. రేపు టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తాము ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే విధంగా ముందుకెళ్తామన్నారు. ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, కొత్తపేట ఆది, రాంపురం శీన, కత్తుల బాబ్జి, బొట్టు కిష్ట, నాగూరు హుస్సేన్, వరదరాజులు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకోవడం నా అదృష్టం

**- ఎమ్మెల్యే శంకర్‌నారాయణ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకున్నందుకు తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ తెలిపారు. ఆయన రూ. 3. 5కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన పంచాయతీ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన విచ్చేయగా కార్యకర్తలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతులమీదుగా నిర్మించిన కాంప్లెక్స్‌ను ప్రారంభించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గోనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరంట్ల పంచాయతీని కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేశామని ప్రతి సచివాలయ పరిధిలో రూ. 20కోట్లకు తక్కువ కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే సాధ్యమైందని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరిగిందని, పంచాయతీ అభివృద్ధిలో భాగంగా రూ. 3. 5కోట్ల వ్యయంతో నూతన కాంప్లెక్స్‌ను నిర్మించడంలో విశేషంగా కృషి చేసిన సర్పంచ్ సరోజానాగేనాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, అలాగే పాలక వర్గ సభ్యులకు మల్లికార్జునకు అభినందనలు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, పంచాయతీ అధికారి విజయక్‌కుమార్, ఎంపిపి ప్రమిల నరసింహమూర్తి, వైస్ ఎంపిపి నాగభూషణరెడ్డి, రామలక్ష్మి సత్యనారాయణ, జడ్పిటిసి జయరాంనాయక్, తహశీల్దారు రంగనాయకులు, ఎంపిడిఓ రఘునాత్‌గుప్తా, మార్కెట్ యార్డు చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఉప చైర్మన్ నూరుల్లా, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, సింగల్‌విండో అధ్యక్షులు శంకర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, నాయకులు గంగంపల్లి నాగభూషణ్‌రెడ్డి, అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డితో పాటు పెత్త ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

**-వైసిపి జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లాయర్ భాస్కర్ రెడ్డి, ఎమ్మార్వో సురేష్ బాబు**



**పెనుగొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని లాయర్ భాస్కర్ రెడ్డి కార్యాలయంలో బుధవారం నాడు 2024 నూతన నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లాయర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య నిరంతరం ప్రజల ప్రక్షాన నిలుస్తూ అక్షరమనే ఆయుధంతో అవినీతి పై ఉక్కు పాదం మోపుతూ ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల ప్రక్షాళన నిలుస్తుందన్నారు ఈ కార్యక్రమంలో పెనుగొండ ఆర్పి ఇంచార్జ్ కే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ అసెంబ్లీ కొండ నగర పంచాయతీ అంబేద్కర్ సర్కిల్ నందు వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంను నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్, అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. భారత ప్రభుత్వం భారత ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తున్న వాటిని ప్రజలకు, రైతులకు, కార్మికులకు, మహిళా సంఘాలకు, బడుగు బలహీన వర్గాలకు, షెడ్యూల్ కులాలకు, విద్యా, వైద్య, ఆరోగ్య రైతు సంబంధించిన శాఖకు ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించడం జరిగినది. శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి ఏనుముల రామకృష్ణ, రాష్ట్ర మహిళా నాయకురాలు అమృత యాదవ్, కోకన్వీనర్ రవి, పట్టణ అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్, హనుమంతు యాదవ్, మధుసూదన్, సుభద్రమ్మ, గోవిందు ముత్యాలమ్మ పాల్గొన్నారు.

# శ్రీరామ్ పాదయాత్రతో ధర్మవరంలో వైసిపి కనుమరుగు

**-పరిటాల శ్రీరామ్ పాదయాత్రను నిండు మనసుతో ఆశీర్వదించండి**

**-తెదేపా నాయకుల పిలుపు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో గల సమస్యలను తెలుసుకోవడానికి పరిటాల శ్రీరామ్ పాదయాత్ర చేస్తున్నారని పాదయాత్రను విజయవంతం చేయాలని పట్టణ ప్రజలకు తెదేపా నాయకులు పిలుపునిచ్చారు. పరిటాల శ్రీరామ్ పాదయాత్రను పురస్కరించుకుని ధర్మవరం పట్టణ తెదేపా నాయకులు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా ధర్మవరం పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందన్నారు. ధర్మవరం పట్టణ ప్రజలు తీవ్ర సమస్యలతో సతమతమవుతున్నారని ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వైసిపి ప్రభుత్వ అసమర్థతను ప్రజలకు తెలియజేయాలనే ఒకే ఒక లక్ష్యంతో పరిటాల శ్రీరామ్ పాదయాత్ర చేపట్టడం జరుగుతోందన్నారు. పాదయాత్ర ద్వారా ధర్మవరం పట్టణంలో వైసిపి కనుమరుగు కానుందని తెదేపా నాయకులు పేర్కొన్నారు. శ్రీరామ్ పాదయాత్ర ద్వారా ఎక్కడి సమస్యలు అక్కడే అర్జీల రూపంలో తీసుకొని తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా వారి సమస్యలను నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ లో పిచ్చి తుగ్లక్ పరిపాలన చూసామని మరో వంద రోజుల్లో ప్రజా రంజక ప్రభుత్వం రాబోతుందని ఈ సందర్భంగా తెదేపా నాయకులు తెలియజేశారు. ఈనెల 4తేదీ నుండి 8 తేదీ వరకు ధర్మవరం పట్టణంలో జరిగే పరిటాల శ్రీరామ్ గారి పాదయాత్రను విజయవంతం చేయాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్ కుమార్, ఫణి కుమార్, మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ ఎంపీపీ మద్దిలేటి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ తలారి చంద్రమోహన్ బాబు, గొట్లూరు శ్రీనివాసులు, రాంపురం శీనా, అమరా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

**- సబ్ కలెక్టర్ అపూర్వ భరత్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండో సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ బుధవారం రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన ఫారం -6, ఫారం -7, ఫారం-8 వచ్చిన చేర్పులు, మార్పులు, వచ్చిన వన్ని క్లియర్ చేశామని తెలిపారు. ఏవైనా లోటు పాట్లు ఉంటే తెలపాలని అన్ని రాజకీయ పార్టీ ప్రతి నిధులకు పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎఓ పివి రమణ, పెనుకొండ అసెంబ్లీ ఎఇఆర్ఓ లందరూ, పెనుకొండ అసెంబ్లీ ఎన్నికల డిప్యూటీ తహసల్దార్ బి హనుమంతు, పెనుకొండ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ షాషావలి, సి గణేష్ కుమార్, పెనుకొండ అసెంబ్లీ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల భవిష్యత్తుకు బాబు షూరిటీ..

**-టిడిపి సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రజల భవిష్యత్తుకు బాబు షూరిటీ అని టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి పేర్కొన్నారు . మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు బుధవారం రామగిరి మండలంలోని ఎంసిపల్లి పంచాయతీలోని ఎంసిపల్లిలో భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను ప్రజలకు పంచుతూ మేనిఫెస్టోలోని పథకాలను గూర్చి వివరించారు. అలాగే వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు నారా చంద్రబాబునాయుడు గ్యారెంటీ అని చెప్పారు. ప్రజలందరి ఆదరణతో ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని విజయం సాధించబోతుందని ,ఇందుకు ప్రతి కార్యకర్త తనవంతుగా శక్తివంచన లేకుండా పనిచేసే టిడిపి విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని వారు తెలిపారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళుంటే విశేష స్పందన వస్తుంద ని వారు తెలిపారు. దీన్నిబట్టి చూస్తే నియంతృత్వ పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత ఎటువంటిదో అర్థమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ ,మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, ఎంసిపల్లి మాజీ సర్పంచ్ ముత్యాలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయస్థాయి జూడో పోటీకి ఎంపికైన విద్యార్థిని

**- పిడి చామంతి**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని నసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తేజస్విని అక్టోబర్ నెలలో 28 నుండి 30 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చిగిచెర్లలో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీలలో విజయం సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు నసనకోట ఉన్నత పాఠశాల పీడీ చామంతి తెలియజేశారు. రాష్ట్రస్థాయి జూడో పోటీలలో 40 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి జనవరి 6 వ తేదీ నుండి 11వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం లుథియానాలో జరిగే జాతీయస్థాయి జూడో పోటీలలో తేజస్విని పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థిని జాతీయస్థాయిలో బాగా ఆడాలని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నాగరత్నమ్మ, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి ధ్యేయం

**- మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యొక్క ధ్యేయము అని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని గుడ్ షెడ్ కొట్టాలా ఒకటవ వార్డు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి కూడా పాల్గొన్నారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు అన్నీ కూడా నెరవేర్చడం, వాటి ఘనత ముఖ్యమంత్రి కే దక్కింది అన్నారు. రాష్ట్రంలో పట్టణ గ్రామీణ ప్రాంతాల ఆరోగ్యమే నా భాగ్యము అన్న సంకల్పంతో ముందుకు వెళుతూ ప్రజల ఆరోగ్యం కొరకు విశేష కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి నిష్ణాతులైన వైద్యులచే 325 మందికి వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్ టిపిఆర్ఓ సుబ్బరాయుడు, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, ప్రత్యేక వైద్య నిపుణులు నలుగురు, తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ కేత లోకేష్, 1వ వార్డు ఇంచార్జ్ చెలిమి పెద్దన్న పాల్గొన్నారు.

# 10వ వార్డులో పెంచిన పెన్షన్ పంపిణీ



కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ లోని చెందిన 10 వ వార్డు దళితవాడ సచివాలయంలో వైయస్సార్ పింఛన్ల పంపిణీ లో వార్డు కౌన్సిలర్ కె ఎస్ దిల్షాదున్నిసా, వైస్సార్సీపీ పట్టణ మాజీ అధ్యక్షులు కె ఎస్ బహవుద్దీన్ పాల్గొన్నారు. సచివా లయ పరిధిలో 304 మంది లబ్ధిదారులకు ఒక్కరికీ రూ. 3000లు చొప్పున పంపిణీ చేయడం జరిగింద న్నారు. జగనన్న చెప్పిన మాట ప్రకారం రూ. 3000 పింఛన్లు పెంచి అవ్వ తాతలకు, వికలాం గులకు, వితంతువులకు నేను విన్నాను. నేను ఉన్నానని నవర త్నాలలో బాగంగా చెప్పిన హామీ మేరకు, నెరవేర్చరని తెలిపారు.2024 లో జరిగే ఎన్నిక ల్లో జగనన్నకు ఓటు వేసి మళ్ళీ ముఖ్య మంత్రి చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రప టానికి లబ్ధిదారులతో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీ కృష్ణమూర్తి, ఎడ్యుకే షన్ సెక్రటరీ కార్తిక్ ,ఇతర సిబ్బంది, స్థానిక వైస్సార్సీపీ నాయకులు షనవాజ్, మస్తాన్ ఖాన్,ర హంతుల్లా, మౌలా, దౌల, ఖలీల్, రహీం, గఫార్, జుబేదా, యస్మిన్, గృహ సారథులు ,కన్వీనర్లు వాలంట్రీలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ధర్మ రక్ష సమితి వారిచే మంత్రాక్షతలు పంపిణీ



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని ఎం రాయపురం పంచాయతీ కేంద్రం నందు అయోధ్య శ్రీరాములవారి పవిత్ర మంత్రాక్షతులను ఎం రాయపురం పంచాయతీ ధర్మ రక్షా సమితి జట్టు సభ్యులు, శ్రీరామ భక్తులు, గ్రామస్తులందరూ కలిసి ప్రతి ఇంటికి మంత్రాక్షతలను పంపిణీ చేశారు.,అయోధ్య శ్రీరాముల వారి ఫోటో, ఆహ్వాన పత్రిక ,ఒక హనుమాన్ జెండా ను దాదాపు 243 ఇళ్లకు పంపిణీ చేసి మంత్రాక్షతల పవిత్రతను వివరించారు.పూజ గదిలో పూజిస్తూ, మన ఇంట్లో జరుగు శుభకార్యాలకు ఉపయోగించాలని కోరారు.,జనవరి 22వ తారీకు అయోధ్యలో ప్రభు శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ట గురించి వివరిస్తూ ఆరోజు శ్రీరాముల చిత్రపటానికి పూజ చేసి ఐదు దీపాలను వెలిగించాలని సూచించారు. ఈ మహాతర కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క హిందూ బంధువులకు అయోధ్య శ్రీరాముల ఆశీర్వాదం ఉండాలని ప్రార్థించారు.గురువారం ఇదేవిధంగా సోమగట్ట గ్రామములో మంత్రక్షతలు వితరణ జరుగును ప్రతి ఒక్క హిందూ బంధువులు, శ్రీరామ భక్తులు ,ప్రజలు సహకరించాలని ప్రార్థించారు.

# ఈవీఎం ఓటింగ్ యంత్రాలపై అవగాహన

నల్లమాడ, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలో ఈవీఎం ఓటింగ్ యంత్రాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం బుధవారం ఎన్నికల అధికారులు వాసుదేవ రెడ్డి బిఎల్వోలు అవగాహన కల్పించారు. మండలంలోని పులగంపల్లి దొన్నికోట మనకవంకపల్లి తదితర గ్రామాల్లో అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామా లలో నిరక్షరాశులకు ఓటు ఎలా వేయాలన్న విషయాలపై ఈవి యంత్రం ముందు ఉంచి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ ఏలు బాబు సతీష్ తదితరులు ఉన్నారు.

# నేడు మండలంలో పెన్షన్ల వారోత్సవాలు

**– హాజరుకానున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**

అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవ్వా, తాతలకు ఇచ్చిన మాట కట్టుబడి పెన్షన్లను దశలవారీగా రూ, 3000కు పెంచి మాట తప్పని మడమ తిప్పని నేతగా పెన్షన్ లు పెంచి ఓ అవ్వకు, మనవడిగా, ఓ తాత కు అండగా నిలిచి ఇచ్చిన మాట కట్టుబడి జనవరి నుంచి పెంచిన పెన్షన్లు కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మండలంలో శ్రీ చౌడేశ్వరి కళ్యాణ మండపంలో జరిగే పెన్షన్ల వారోత్సవాలకు పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవు తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యక ర్తలు తరలిరావాలని వారు కోరారు.

# విద్యార్థుల తల్లిదండ్రులతో వివరాలు సేకరణ

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని కాకి గ్రామం పాఠశాల లో విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ కమిటీ సభ్యులను సమావేశపరచి సామాజిక తనిఖీ బృందం అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు సేకరించారు.ఈ సోషల్ ఆడిట్లో పాఠశాలకు సంబంధించి 134 అంశాలను పరిశీలించారు.అందులో ముఖ్యంగా మధ్యాహ్నం భోజనం పాఠశాల లైబ్రరీ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సమావేశాలు పాఠశాల స్టాక్ రిజిస్టర్లు , ఇతర రిజిస్టర్లు విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు మొదలు అంశాలపైన ఆడిట్ టీం సభ్యులు కిష్టప్ప తులసి పరిశీలించారు వీరితో పాటు మండల విద్యాశాఖ అధికారి శ్రీ ధర్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భవిష్యత్తులో అధికారం తెదేపాదే

**– జగన్ పాలనను ఛీత్కరించుకొంటున్న ప్రజలు**

**– మీడియా సమావేశంలో టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట**



కదిరి, మేజర్‌న్యూస్ : భవిష్యత్తులో తెదేపాదే అధికారమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో తలుపుల మండలం ఈదులకుంట్లపల్లి పంచాయతీ సర్పంచ్ కుమారిబాయి, పంచాయతీలోని ఈదులకుంట్లపల్లి, మంగేవాండ్లపల్లి, మడుగుతండా, భూపతివారిపల్లి, కొవ్వూరివాండ్లపల్లి, చంద్రనాయక్‌తండా తదితర గ్రామాలలోని వైసీపీకి చెందిన 150 కుటుంబాల వారు కందికుంట సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఇన్‌చార్జ్ కందికుంట మాట్లాడుతూ చిన్న గ్రామం నుంచి తాడేపల్లి వరకు పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. జగన్ పాలనను ప్రజలు ఛీత్కరించుకొంటున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ రామచంద్రయ్య రాష్ట్ర అభివృద్ధికి సహకారం అందించాలన్న ఉద్దేశ్యంతో పార్టీలోకి చేరుతున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ పెద్ద ఎత్తన తెదేపాలోకి వలసబాట పడుతున్నారని, వారందరికీ ధన్య వాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. జగన్ పాలన అస్తవ్యస్తమైందని, రాక్షస పాలనతో 20 సంవత్సరాలు వెనక్కు వెళ్లిందని, చంద్రబాబుతోనే రాష్ట్రా భివృద్ధి సాధ్యమని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో తాను నాలుగు సార్లు పోటీ చేశానని, కానీ ఇంత పెద్ద ఎత్తున పార్టీలోకి చేరడం చూడలేదన్నారు. ప్రస్తుత పరిస్థితులలో జగన్మోహన్‌రెడ్డి ఇష్టానుసారంగా అభ్యర్థులను మార్చుతున్నారని, ప్రజలు జగన్‌ను మార్చుతారని తెలిపారు. ప్రజా ప్రతినిది, ఆయన అనుచరులు పార్టీలోకివస్తే ఆహ్వానిస్తామని వారుకూడా చంద్రబాబు నాయకత్వంను బలపరచాలని కోరారు. వచ్చే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుస్తామని, అధికారంలోకి వచ్చాక ప్రజా రంజక పాలన అందిస్తామని తెలిపారు. పార్టీలోకి ఎవరు వచ్చిన ఆహ్వానిస్తామని, గతంలో ఏవైన తప్పులు చేసివుంటే సరిదిద్దుకొంటామని తెలిపారు. ప్రజల అభివృద్ధికై కలిసిచేయడానికిసిద్ధమన్నారు. సర్పంచ్‌లకు మరో రెండు సంవత్సరాలు కాలముందని, తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులు కేటాయించి పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలోతలుపుల మండల నాయకులు శంకర, ఓబుళరెడ్డి, విశ్వనాథరెడ్డి,రాజారెడ్డి, జయచంద్ర,శ్రీనివాసులు,నారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, బాబ్‌జాన్, దర్శిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కదిరిపై మూడోసారి వైసీపీ జెండాను రెపరెపలాడిస్తాం

**– ఎమ్మెల్యే, వైసీపీ నాయకులు కలుపుకొని ముందుకు వెళ్తాం**

**– నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్**



కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రజల గుండె చప్పుడు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, వైఎస్ఆర్ అడుగు జాడలలో నడుస్తూ ఆయన ఆశయాలకు పాటుపడుతున్న తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని, నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్నారని, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మక్బూల్ అహ్మద్, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, ఇతర నాయకులు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు నియోకజవర్గ సమన్వయకర్తగా అవకాశం కల్పించారని, సీఎంకు ధన్య వాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత వైఎస్ఆర్ ది అన్నారు. రిజర్వేషన్లతో మైనార్టీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొన్నారని తెలిపారు. మైనార్టీల పక్షపాతి సీఎం జగన్మోహన్‌ఎడ్డి అని, మైనార్టీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కదిరి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి వైకాపా జెండాను ఎగురవేస్తామన్నారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి సహకారంతో వైకాపా నాయకులు పూల శ్రీనివాసులురెడ్డి, ఇస్మాయిల్, సాదత్ అలీఖాన్, పవన్‌కుమార్‌రెడ్డి, బత్తల హరిప్రసాద్, మాజీ మంత్రి షాకీర్‌ల సహకారంతో ఎన్నికలలో గెలుపొందుతామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే తన గెలుపుకు దోహదపడుతాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచారని, మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తామన్నారు.మళ్లీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డి చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. పూల శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ఆదేశాల మేరకు కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను నియమించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. అందరికీ సహకారంతో వైకాపా జెండాను రెపరెప లాడిస్తామన్నారు. ఒక వేదికను ఏర్పాటు చేసుకొని కార్యాచరణ ప్రకటిస్తామని, అందులో భాగంగా వైకాపా అభివృద్ధికి కష్టపడిన అందరినీ కలిసి గెలుపు కోసం చొరవ తీసుకొంటామన్నారు. ఐకతమ్యంతో ముందుకు వెళ్తామని, పార్టీ అధిష్టానంపై ఎవరికీ కోపం లేదన్నారు. సీఎం జగన్ నిర్మించిన పార్టీ అని, క్షేత్ర స్థాయిలో నెలకొన్న చిన్న చిన్న తప్పిదాలను సరిదిద్దుకొంటామన్నారు. కరోనా పరిస్థితుల లో ప్రజలకు అండగా నిలిచామని, రోడ్ల విషయంలో తప్పిదం జరిగిన మాట వాస్తవ మే అని.. రాయచోటి రోడ్డు ఇంకా పనులు కాలేదని, అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేస్తామన్నారు. లోపం ఉంటే విశాలంగా స్వీకరించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. పార్టీ సర్వేల ఆధారంగా పార్టీ అభ్యర్థిని ప్రకటించారని, అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహిస్తు భారీ మెజార్టీతో గెలిపించుకొంటామన్నారు. సమావేశంలో పాలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన సర్పంచ్



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర మండలం కలుమరి పంచాయతీ సర్పంచ్ గంగమ్మ నాగరాజు బుధవారం మంగళగిరిలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుని కలిశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నాగరాజు పార్టీ కార్యాల యంలో అచ్చం నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధి కోసం తాను చేస్తున్న కృషిని తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో సమర్థున్ని, అందర్నీ కలుపుకోపోయే అభ్యర్థిని నియోజకవ ర్గానికి కేటాయించాలని అలాంటి వ్యక్తికి పార్టీ కార్యకర్తలు అందరూ సహకరించడంతో పాటు అతని విజయానికి కృషి చేయడానికి సిద్ధంగా వున్నారని పెద్దయన దృష్టికి తీసుకెళ్ళడంతో సానుకూలంగా స్పందిం చారని తెలిపారు.

# కౌమార దశ విద్యపై అవగాహన

రొళ్ల, మేజర్ న్యూస్ :రొళ్ల మండలం లోని బీ జీ హళ్లి ఉన్నత పాఠశాల లోని బుధవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యంజారప్ప ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌమర విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా గ్రామంలో విద్యార్థులచే ర్యాలీ చేయించారు.అనంతరం పాఠశాల లో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థుల్లో కలిగే శారీరక, మానసిక, బావోద్వేగాం తదితర కలిగే మార్పులపై వివరించారు.అలాగే ప్రత్యూత్పత్తి వ్యాధులు గురించి ఏయిడ్స్ వ్యాధి వ్యాపించు విధానం, ఏయిడ్స్ వ్యాధి సోకిన వారి పట్ల సమాజం లో కుటుంబ సభ్యుల సానుకూల దృక్పతం పై వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వసంతప్ప, నాగనందం, రాజ్యలక్ష్మి, వాణి, శకుంతలమ్మ, రూబీయనాజ్ పాల్గొన్నారు.



# అవ్వ, తాతల సంతోషమే సీఎం జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే

## - పెంచిన పింఛన్లు పంపిణీ



తలుపుల, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తలుపుల-1 సచివా లయం నందు పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుకను కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి అవ్వ, తాతల, వికలాంగుల వితంతువుల సంతోష మైన జీవితం గడప డమే లక్ష్యంగా వారి జీవన ప్రమాణంలో మార్పు తీసుకువచ్చే విధంగా వైయస్సార్ పెన్షన్ కానుకను అంద చేయడం జరుగుతు న్నదన్నారు. తాను చేపట్టినటువంటి ప్రతి అంశాన్ని ఆచరణలోకి తీసుకువచ్చి గ్రామ వార్డు సచివా లయాలు, వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులు ఇంటి వద్దకే చేర్చడం జరుగుతుందన్నారు. నేడు ఇచ్చిన మాట ప్రకారం రూ. 3000 రూపాయలకు పెన్షన్ కానుకను రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ప్రతినెల 1వ తేదీ సూర్యో దయం కంటే మునుపు వాలంటీర్ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందజేస్తు న్నారని, గతంలో ఇటువంటి పరిస్థితి ఎన్నడూ లేదన్నారు. ఇచ్చిన హామీలను ఎక్కడా కూడా వివక్షత చూపకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందజేయడం జరిగిం దన్నారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధి కార్యక్రమా లను చేపట్టి నియో జకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి రోడ్ల సౌకర్యం కల్పించా మన్నారు. ఈ విధమైన పాలన అందజేస్తున్న జగనన్నకు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ రపి నాయక్, సర్పంచ్ శ్రీ లత, అధికారులు, వైఎస్ఆర్ సీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ప్రతి ఒక్కరికి ఓటు హక్కును
# కల్పించడమే మా ధ్యేయం : ఆర్డీవో



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడమే మా యొక్క ధ్యేయము అని ఆర్డిఓ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఆర్డిఓ కార్యాలయంలో ఎన్నికల అంశ ముపై సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల సంఘం తెలిపిన పలు విషయాలను ఆర్డిఓ రాజకీయ ప్రతినిధులకు వివరించారు. ఓటు హక్కును పొందుట, చేర్పులు, మార్పులు, తొలగింపులు వాటి విషయాలలో బిఎల్ఓ లతో రాజకీయ నాయకులు పారదర్శకతో సహకరించాలని తెలి పారు. అనంతరం కొంతమంది రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆన్లైన్ విషయములో గాని, ఫారం - 6, 7, 8 లలో బీఎల్ఓ యొక్క తప్పిదాలను ఆర్డీవో దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆర్డీవో తప్పక క్షుణ్ణంగా బిఎల్ఓ లపై విచారణ జరిపి న్యాయం జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు జాబితా తయారైన వాటి వివరాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. ఈ నెల 5వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా గాని బిఎల్వోల ద్వారా గాని కార్యాలయ ముల ద్వారా గాని నూతన ఓటర్ ప్రక్రియ, ఫారం - 6, 7, 8 ఇలా ఫిర్యాదులను స్వీకరించి ఈ నెల 12వ తేదీ లోపల బీఎల్ఓ లచే విచారణ జరిపి తుది జాబితా ప్రకటన వెల్లడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యుగేశ్వరీ దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి
# ముఖ్యమంత్రి ధ్యేయం..

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయుట ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యొక్క ధ్యేయమని, ఇందుకు ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. తదుపరి రేగాటిపల్లి సర్పంచ్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీతారాంపల్లి, ముచ్చురాంపల్లి ,రేగాటిపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొలుత రేగాటిపల్లి గ్రామపంచాయతీలో దాదాపు 45 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులను నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేస్తున్నాడని, గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి బాటలో నడవడం పట్ల ప్రజలు ఎంతో సంతోషాన్ని కూడా కలిగి ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతము పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే ఉందని తెలిపారు. అదేవిధంగా 2.42 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కూడా చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి ఇంటింటా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను గ్రామాలలోని ప్రజలకు తెలుపుతూ, వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యోగేశ్వరి దేవి, ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీరింగ్ మధుసూదన్, రేగాటిపల్లి సర్పంచ్ సురేష్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి నారపరెడ్డి గంగాధర్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## మున్సిపల్ కార్మికుల సమస్యలను
# ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా : దుద్దుకుంట



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుతుంది. బుధవారం నిరసన దీక్షా శిబిరానికి శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుట్టపర్తిలో పారిశుధ్యం లోపించడం మన అందరికీ చెడ్డ పేరు వస్తుందని ఎందుకు కార్మికులు సహకరించి యధావిధిగా విధులలో చేరాలని ఆయన కోరారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గతంలో పాదయాత్ర చేసినప్పుడు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. తమ సమస్యలు పరిష్కరిస్తే సమ్మె విరమించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, మున్సిపల్ కమిషనర్ రామ్ భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సూర్య గౌడ్, సాయి గీత మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, గోవిందు, నరసింహులు, రామయ్య, పెద్దన్న, సరోజమ్మ, నారాయణమ్మ, రామక్క, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. బుధవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అరుణ్ బాబు సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ దినపత్రికలు తమ వంతు పాత్ర పోషిస్తూ ప్రజలకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తికి చెందిన పాత్రికేయులు మురళీకృష్ణ, చలపతి, గణేష్, రవి, చంద్ర పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి
# జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి

**- రానున్న ఎన్నికలలో మరోసారి జెండాఎగురవేస్తాం**

**- వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిక**

కదిరి, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృ ద్ధి సాధ్యమని ప్రజలందరూ మరోసారి వైసీపీకి పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారని కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్‌అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన కా ర్యాలయంలో కర్ణాటకలోని బొమ్మనహల్లి బీజేపీ అధ్యక్షుడు ఆంజాద్ ఖాన్‌తో పాటు నజీర్‌ఖాన్, అల్లాబకాష్, ఖాదర్‌బాషాలతో పాటు పెద్ద ఎత్తున బీజేపీని వీడి మక్బూల్‌అహ్మద్ సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి వైసీపీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆంజాద్ ఖాన్ మాట్లాడుతూ తాను కదిరి పట్టణంలోని 24 వార్డు అని, కదిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని గుర్తించి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. రానున్న రోజులలో మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధ్యమని భావించి నేడు పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. సమన్వయకర్త మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రతి కార్యకర్త, నాయకులు నియోజకవర్గంలోని ఇంటింటికి వెళ్లి వైసీపీప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించి పార్టీని గెలపిచుకోవా లన్నారు. ఇప్పటికే రెండు సార్లు కదిరి నియోజకవర్గం లో వైసీపీని గెలుపుకోవడం జరిగిందని, మూడో సారి గెలుపునకు కృషి చేయాలని పార్టీలోకి చేరిన వారికి దిశా, నిర్దేశం చేశారు. ప్రజలందరూ వైసీపీ వైపే ఉన్నారని, ప్రజలకు వద్దకు వెళ్లిరానున్న ఎన్నికల లో మరింత సంక్షేమా న్ని అమలు చేస్తామని ప్రజలు వివరించాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు పాల్గొన్నారు.



# ఆలయ అభివృద్ధికి దాతల సహాయం అవసరం

**- ఆలయ కమిటీ అధ్యక్షురాలు జయశ్రీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సిద్దయ్యగుట్టలో వెలిసిన అతి పురాతన ఆలయమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ నిర్మాణ అభివృద్ధికి దాతలు ప్రజల యొక్క సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఆలయ కమిటీ అధ్యక్షురాలు జయశ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో ఆలయ అభివృద్ధి కమిటీ సంఘంతో సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి జయ శ్రీ మాట్లాడుతూ 300 సంవత్సరాల కిందట గల ఈ పురాతన ఆలయం శిథిలావస్థలో ఉన్నదని వాటిని సరి అయిన పద్ధతిలో తొలగించడానికి ఒక సంవత్సరం కాలం పట్టిందని తెలిపారు. ఈ పురాతన దేవాలయ అభివృద్ధికి దాతలతో పాటు ప్రజలు కూడా తమవంతుగా విరాళాలని ఇచ్చినప్పుడే త్వరితగతిన ఈ ఆలయం నిర్మాణం అవుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అందరూ సహకరిస్తే ఈ సంవత్సరం లోపు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వారు తెలిపారు. అదేవిధంగా ఇటీవల దేవాదాయ శాఖ సహాయ సహకారాలు అందిస్తామని మాకు సమాచారం వచ్చిందని, ఆ దేవాదాయ సహకారాన్ని తాము తిరస్కరించడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా తిరుమల తిరుపతి దేవస్థానము యొక్క సహాయ సహకారాలు మాత్రమే తాము కోరుతున్నట్టు వారు ప్రకటించారు. ఐదు లక్షల విరాళాన్ని అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త వేత గడ్డం శ్రీనివాసులు : ఇటీవలే శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త గడ్డం శ్రీనివాసులు వారంతుకు వారే ఆలయాన్ని యొక్క నిర్మాణ పనులకు తన వంతుగా ఐదు లక్షల రూపాయల విలువ చేసే చెక్కును అభివృద్ధి కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ వారు గడ్డం శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ ఆలయములో వారి పేరిటన ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేందర్ రెడ్డి, కోశాధికారి కలవల మురళీధర్, ఉపాధ్యక్షులు పుట్లూరు నరసింహులు, శ్రీనివాసరెడ్డి, గడ్డం పార్థసారథి, జయప్రకాష్, అవినాష్, కృష్ణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కామ్రేడ్ రామకృష్ణారెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రైతు కూలీ సంఘం నాయకులు, ఐఎఫ్‌టియు నాయకులు కామ్రేడ్ రామకృష్ణారెడ్డి కామ్రేడ్ రామ్ స్వరూప రెడ్డి లను రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో భూకబ్జాదారులు, అసాంఘిక శక్తుల చేత తండ్రిని 2014 జనవరి 1న, కుమారుడిని 2017న హత్య గావించడం జరిగినది. వీరి అమరత్వాన్ని కీర్తిస్తూ బుధవారం న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళు లర్పించి అమరవీరులకు సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఐఎఫ్టియు గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి చిన్నా వ్యవహరించారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ రైతు కూలి సంఘం నాయకులు కామ్రేడ్ రామకృష్ణారెడ్డి వీరి కుమారుడు ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామ్రేడ్ రామస్వరూపరెడ్డిలను ఒక ఇంట్లోనే ఇద్దరినీ భూ కబ్జాదారులు అత్యంత అమానుషంగా హత్యలు చేయడం జరిగినది. వీరి మరణం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి తీరని లోటు కామ్రేడ్ రామకృష్ణారెడ్డి అత్యంత ధైర్య సాహసాలతో అనంతపురం జిల్లాలో అనంతపురం, పెనుకొండ, హిందూపూర్, పామిడి, గుంతకల్లు తదితర ప్రాంతాలలో రైతు కూలీలకు, కార్మికులకు, ప్రజలకు సంబంధించిన అనేక సమస్యల మీద ఉద్యమాలు చేయడం జరిగినది. పెనుగొండ ప్రాంతంలో పరిటాల రవి ఫ్యాక్షనిజనికి వ్యతిరేకంగా రైతు కూలీలను కూడగట్టి పోరాడినారు. నడింపల్లి సోత్రం భూములను రైతు కూలీలకు పార్టీ నాయకత్వంలో పంచడం జరిగినది. మిస్సమ్మ కాలనీ పేదల గుడిసెలను కూల్చి వారి స్థలాలను కబ్జా చెయ్యాలని ప్రయత్నించిన అప్పటి ఎమ్మెల్యే గురునాథరెడ్డి రౌడీ యిజానికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలకు కూడగట్టి ఉద్యమాలు చేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి విజయం సాధించినారు. అనంతపురం పట్టణంలో జనశక్తి నగర్, భగత్ సింగ్ కాలనీ, రామయ్య కాలనీ, యువజన కాలనీ, రామిరెడ్డి కాలనీ, నాగిరెడ్డి కాలనీ దాదాపుగా 20 కాలనీలను ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి వందలాదిమంది పేదలకు ఇండ్ల పట్టాలు ఇప్పించడం జరిగినది. ఉద్యమకారులను పోలీసులు బూటకపు ఎన్కౌంటర్లు చేసినప్పుడు తీవ్రంగా వ్యతిరేకిస్తూ పోలీస్ చర్యల మీద మాట్లాడేవారు. పేదలకు సంబంధించిన అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే వారు. ఆయన ఈరోజు మన మధ్యన లేకున్నా ఆయన చేసిన ఉద్యమాలు, పోరాటాలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయినాయి. కామ్రేడ్ రామకృష్ణారెడ్డిని, కామ్రేడ్ రామ్ స్వరూపరెడ్డిని భౌతికంగా నిర్మూలించినరే గాని వారి ఆశయాలను నిర్మూలించలేక పోయినారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి మనమందరం ఉద్యమాల్లో పాల్గొనడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారు అవుతామని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఓ పి డియర్ జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, పిఓడబ్ల్యు నియోజకవర్గ కార్యదర్శి ఆశాబీ, పట్టణ పేదల సంఘం కార్యదర్శి జిలాన్, ఐఎఫ్‌టియు కమిటీ సభ్యులు భాష, జానయ్య, ప్రతాప్, కృష్ణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# హిట్ అండ్ రన్ కేసులో శిక్ష పెంపును నిరసిస్తూ నిరసన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టం అమలులో భాగంగా హిట్ అండ్ రన్ కేసుల్లో డ్రైవర్లకు విధించే శిక్షను పెంచాలని ప్రతిపాదించడం సరియైన విధానం కాదని ఉరవకొండ డ్రైవర్స్, ఓనర్స్ యూనియన్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నూతనంగా తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టానికి వ్యతిరేకంగా డ్రైవర్స్, ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు చోదకులు మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసుల్లో డ్రైవర్లకు విధించే శిక్ష పెంచాలన్న నిర్ణయాన్ని కేంద్రం ప్రతిపాదించడం దుర్మార్గమని మండిపడ్డారు. భారత న్యాయ సంహిత లోని సెక్షన్ 106 లో ఎవరైనా నిర్లక్ష్యంగా వాహనం నడిపి వ్యక్తి మరణానికి కారణమైతే అలాంటి వారికి గరిష్టంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే లా నల్ల చట్టాన్ని తీసుకురావడం అంటే డ్రైవర్లను తమ జీవనోపాధికి దూరం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైవర్లు పోలీసులకు సమాచారం ఇవ్వకుండా అక్కడి నుంచి పారిపోతే పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.7లక్షల వరకు జరిమానా విధించోచ్చు. దీంతో కొత్తవారు డ్రైవర్ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నల్ల చట్టాలను అమలు చేయాలనుకున్న తమ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని డ్రైవర్లు, ఓనర్ల యూనియన్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంబంధిత వినతి పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ యూనియన్ ప్రతినిధులు యస్. భాష, బి ఎస్ వి నబి, జాఫర్, సుధాకర్, ఏ అబ్దుల్లా, జలీల్, చాంద్ భాషా, సుధాకర్, బాబు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని గురుస్వామి రొద్దం మనోహర్ రెడ్డి నివా సంలోబుధవారం శ్రీ అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం నిర్వహించారు. శు క్లాం బరధరంతో ప్రారం భమై సకల దేవతల సంకీర్తనలతో అయ్య ప్పను కొలిచారు. అర్చనలు, దూప దీప నైవేద్యాలు సమర్పిం చారు. దాదెం రాజశేఖర్ రెడ్డి, లక్ష్మి స్రవంతి కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలు తో బీక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. చర్విత, అశోక్, బాబు, ఓబులేసు, జీయో, మహేష్, శీ న, శరణ్య రెడ్డి, కూశల్ రెడ్డి, లీలావతి, ఎటిగడ్డ ఈశ్వరమ్మ, కోమల పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పరిధిలోని బుధవర్తి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటం పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రిబాయి లేకుంటే అతివల నాలుగుగోడులకే పరిమితం అయ్యేవారని, ఆమె లేకుంటే, ఎదిరించి పోరాడక పోయి ఉంటే, తిరుగుబాటు ఎగురవేయకపోయి ఉంటే, నాకెందుకులే అనుకుంటే, వారికి చోటే లేదు, అవకాశాలు తావే లేదు, వాటాలు దక్కేవి కాదు, విలువలు ఉండేది కాదని, నాలుగోడలకే పరిమితం అయ్యే వాళ్ళని, ప్రతి ఇంట్లో తల్లి అక్క చెల్లి మరదలు అత్త మేనకోడలు ఇలా అతివలు ఎవరైనా విద్యను అభ్యసిస్తున్నారంటే, జ్ఞానాన్ని సంపాదించి కలెక్టర్, డాక్టర్, ఇంజనీర్, శాస్త్రవేత్త, టీచర్, మండల అధికారి పదవుల అలంకరించారంటే అంతా ఆ మహాతల్లి చలువే, మా మహిళ ప్రపంచం వెనుక మహోన్నత మహా సాధ్వీ, కఠోర శ్రమ దాగుందని, ప్రతి మహిళ ఆమె గురించి తెలుసుకోవాలని ఆమె సావిత్రి బాయి పూలే అని ఈ సత్యాన్ని గ్రహించి ఆమె జన్మదినాన్ని ప్రతి మహిళ ఉత్సాహంగా జరుపుకోవాలని ఆమె ఆశయాలను సాధన కొరకు పోరాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న, ఉపాధ్యాయుల చన్న బసయ్య, రామస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు ప్రతి ఇంటికి పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో బుధవారం రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చిన అక్షింతలను బెలుగుప్ప గ్రామంలో అయోధ్య అక్షింతలను శ్రీ రామ భక్తులు ప్రతి ఇంటికి వెళ్లి అయోధ్య అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. శ్రీరామభక్తులు జైశ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినాదాలతో ప్రతి ఇంటికి అక్షింతల పంపిణీ చేయడం జరిగింది. జీవితంలో ఒకసారి మాత్రమే వచ్చే ఇలాంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు, భజన మండలి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుక

**-సీనియర్ ఉపాధ్యాయురాలను సన్మానించిన ఉపాధ్యాయ బృందం**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి మహిళ అన్ని రంగా ల్లోనూ రాణిస్తూ పురుషులకు దీటుగా మహిళా మణులు రాణి స్తున్నారంటే అది ఆ మహా నీయురాలు సావిత్రిబాయి పూలే నిదర్శనమని ఆమె త్యాగనిరతే మహిళలకు ఆదర్శమని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ పలువురు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని మారంపల్లి పాఠశాలలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమం సందర్భంగా ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ జయంతి సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు నజీరా బేగం విట్లంపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు రుసేంద్ర మణిని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం తో మహిళా ఉపాధ్యాయురాలను సన్మానించి దుశ్వాలువతో సత్కరించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహానుయురాలిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతున్న పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు నజీరా బేగం రుసేంద్ర మనీని సన్మానించడం ఆనందంగా ఉందని విద్యాభివృద్ధికి వారి సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, రాష్ట్ర కౌన్సిలర్ బి చెన్నకేశవులు, జీవోల కమిటీ కన్వీనర్ పి రవికుమార్, మండల గౌరవాధ్యక్షులు రాపా నారాయణస్వామి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, రమేష్, ఉపాధ్యాయ బృందం నాగమణి, మారెన్న, భావన తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 48వరోజు అయ్యప్ప భక్తులకు అన్నదానం



ఓబుళదేవరచెరువు , మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్తపల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో 48వరోజు బుధవారం ఓడిచె రువు మండల హౌసిం గ్ ఏఈ హరిప్రకాష్ రెడ్డి సోదరి వివాహ కార్యక్రమం రోజు(నేడు 3వతేది) దాదాపుగా 208 మంది అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు అన్నదానం భిక్ష సౌకర్యం కల్పిం చినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. ముందుగా శ్రీ అయ్యప్ప స్వామి వారికి పూజలు నిర్వ హించి అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు .ప్రతి యేటా శాశ్వత అన్నదాతలు మాలధారణ భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించడం శుభపరి ణామమని, ఆల యంలో బిక్ష పెట్టేం దుకు అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడుకు దాతలు ధన్యవాద ములు తెలిపారు.

## సిఐటియు నాయకుడిని అరెస్టు చేయడం సబబు కాదు..

నల్లమాడ, మేజర్ న్యూస్ : అంగన్వాడి కార్యక ర్తలు, హెల్పర్లు సమ స్యల పరిష్కారం కోసం సత్య సాయి జిల్లా కేంద్రంలో తోపాటు మండల కేంద్రాలతో పాటు అనేక నిరసన కార్యక్రమాలు సిఐటి యు నాయకులు ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమాలు చేయ డం నిర్వహించారు. శాంతియుతంగా కార్య క్రమాలను నిర్వ హిస్తుంటే ప్రభుత్వం తమ సమస్యల పరి ష్కారం పట్ల చిత్తశుద్ధి చూపకుండా తమకు మద్దతుగా నిలిచిన సిఐటి నాయకులు వెంకటేశ్వర్లను అరెస్టు చేసి నిర్బంధించడం సరియైన చర్య కాదని అంగన్వాడి యూ నియన్ నాయకురాలు రంగమ్మ, అరుణమ్మ, పద్మావతి, మేరీ, సుజాత, లక్ష్మీదేవి, గంగాదేవి రమణమ్మ కమలమ్మలు ప్రభుత్వ తీరును విమర్శిం చారు. గత కొన్ని రోజులుగా చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకుండా నిరసన కారణుల పట్ల అణిచివేత ధోరణి కార్యక్రమం నిర్వహిం చడం సబబు కాద న్నారు. తమ న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించి చిత్తశుద్ధి చూపా లన్నారు. లేనిపక్షంలో తమ ఆందోళన కార్య క్రమాలను మరింత ఉద్రిక్యం చేస్తామని హెచ్చరించారు సత్య సాయి జిల్లా సిఐ టియు నాయకుల అక్రమంగా అరెస్టు చేసి నియోజకవర్గ వ్యా ప్తంగా పోలీస్ స్టేషన్లో నిర్బంధించి చిత్ర హింసలు గురిచేసిన తమ ఆందోళన ఆగదన్నారు. ప్రభుత్వ వైఖరి మారకపోతే రాబోవు ఎన్నికలలో తమ సత్తా చూపుతామన్నారు.

## అంగన్‌వాడీ, మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

**– ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన వాడీ, మున్సిపల్ కార్మికులు, సమగ్ర శిక్ష ఉద్యోగులు రెండు వారాలుగా సమ్మె కొనసాగిస్తున్నా వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమ ని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప విమర్శించారు. బుధవారం నగరంలో ఆయన విలేకరుల సమాశంలో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెతో పట్టణాలు, నగరాల్లో ఎక్కడ చూసినా చెత్త, చెదారం, కాలువల్లో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. అంగన్‌వాడీ కార్మికులు తమను రెగ్యులరైజ్ చేయాలని రోడ్లపైకి ఆందోళన చేస్తున్నా ప్రభుత్వానికి వారి సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు కూడా ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు అమలు చేయాలని సమ్మె కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే మొండి వైఖరిని వీడి అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, ఉరవకొండ తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్న, తాలుకా గౌరవ అధ్యక్షులు గంగాధర్, తాలుకా ప్రధాన కార్యదర్శి ఎన్. సురేష్, నాయకులు వెంకటేసులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు నష్టం చేకూర్చే చట్టాన్ని రద్దు చేయాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : దేశ వ్యాప్తంగా ఆయిల్ ట్యాంకుల డ్రైవర్లకు నష్టం చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటారు వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ (యం. యల్) లిబరేషన్ పార్టీ, ఏఐఎస్ఎ,ఏఐసీసీటియు,అనంత హక్కుల పోరాట సంఘం, ఫ్రెండ్లీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ (యం.యల్) లిబరేషన్ పార్టీ,ఏఐఎస్ఎ.నేషనల్ కౌన్సిల్ మెంబర్ అబ్దుల్ ఆలం,ఏఐసీసీటియు షామీర్,అనంత హక్కుల పోరాట సంఘం,రాహుల్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం డ్రైవర్ల జీవితాలను నాశనం చేసే విధంగా చట్టాలను రూపొందించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చట్టం ప్రకారం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు,ఆ డ్రైవర్ కు 10 సంవత్సరాల జైలు శిక్ష, 7 లక్షల జరిమానా విధిస్తే చట్టాన్ని రూపొందించారని, ఈ చట్టం, డ్రైవర్స్ ఎవరూ కూడా కావాలని ప్రమాదాలు చేయరని, ప్రమాదవశాత్తు జరిగినప్పుడు ఈ కఠినమైన చట్టాలతో డ్రైవర్స్ జైలుకు వెళితే వారికి నమ్ముకున్న కుటుంబాలను చిన్నాభిన్నమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఆ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీటియు నౌషాద్,అలీ,ఫ్రెండ్లీ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు జహీర్, ఇర్ఫాన్, వలి,షుహాబ్,గోపాల్,వేణు. ఖయూమ్,బాషా, నాగరాజ్, వెంకటేష్,రమణ, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను కలిసిన భవాని రవికుమార్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :జనసేన పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా కప్పి సన్మానించారు. ఉమ్మడి జిల్లాలోని రాజకీయ తాజా పరిస్థితులపై చర్చ జరిగింది. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన తెలుగుదేశం పార్టీ గెలుపునకు క్షేత్రస్థాయిలో అందరు కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. అనంతరం భవాని రవికుమార్ మాట్లాడుతూ... జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధర్యమని 2024 సాధారణ ఎన్నికల్లో జనసేన టిడిపి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ స్థాపన లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# ఆందోళనలు ఒకవైపు..పింఛన్ల పంపిణీ మరోవైపు..

**– నిలిచిపోయిన రాకపోకలు.... ఇబ్బంది పడిన ప్రయాణికులు**



పుట్టపర్తి మేజర్ న్యూస్: డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం అంగన్వాడీ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన నిర్వహించగా పట్టణంలోని బస్టాండ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. అదే సమయంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద అధికారులు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని పింఛన్దారులకు ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. సత్య సాయి బాబా మహా సమాధి దర్శనార్థం పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన వందలాది మంది భక్తులు తమ స్వస్థలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సత్య సాయి బాబా మహాసమాధి దర్శనార్థం పుట్టపర్తికి వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణం లో ధర్మవరం వెళ్లడానికి పుట్టపర్తి ఆర్టిసి బస్టాండ్ కు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఒకవైపు అంగన్వాడీలు, మున్సిపల్ కార్యాలయం ఎదుట వైకాపా నాయకులు బహిరంగ సమావేశం నిర్వహించడంతో ధర్మవరం రైల్వే స్టేషన్ కి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గంటలపాటు ప్రయాణికులు బస్టాండ్ లో నిలిచిపోయారు. ఒకే సమయంలో ఇరువైపులా కార్యక్రమాలు జరగడంతో ప్రయాణాలు స్తంభించాయి.

## ప్రధాన మంత్రి జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయాలి

**– పోస్ట్ కార్డులు పంపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం 15వ రోజు అనంతపురం కలెక్టరేట్ వద్ద కొనసాగింది. జిల్లా జేఏసీ చైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో ఉద్యోగులందరు తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రి కి సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని ఇది సెంట్రల్ ప్రాజెక్టు కాబట్టి తమరు జోక్యం చేసుకోవాలని పెద్ద ఎత్తున గౌరవ ప్రధానమంత్రి కి పోస్ట్ కార్డు ద్వారా పంపించారు. ఈ సమ్మెకు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం రెడ్డి జనసేన లీగల్ సెల్ నాయకులు యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఈశ్వరయ్య, జిల్లా నాయకులు అర్జున్,సాయిరాం, గుంతకల్ యూటిఎఫ్ శాఖ ,విద్యార్థి నాయకులు తదితరులు మద్దతు తెలియ చేశారు. 15 వ రోజున జిల్లావ్యాప్తంగా కేజీబీవీ ఉద్యోగులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కే జీ బి వి ఉద్యోగులు లీలావతి చైతన్య,సునీత , నాగ రత్న డేటాఎంట్రీ ఆపరేటర్ నరసింహమూర్తి, లక్ష్మీనారాయణ షాజహాన్ సిఆర్పి నాయకులు జలజాక్షి, మునెమ్మ, ఎం ఐ ఎస్ సునీత, తిమ్మేష్, ,మండల్ లెవెల్ అకౌంటెంట్ నాగరాజు ,శ్రీదేవి ,, సైట్ ఇంజనీ సాయి నీలెస్, మెసెంజర్ రాజ శేఖర్ , డి పి వో సిబ్బంది మనోహర్ , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## 12న సామాజిక తనిఖీ ప్రజా వేదిక

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలంలోని ఉపాధి హామీ పనులపై డిశంబర్ నెల 29 నుండి ఈ నెల 11 వరకు నిర్వహించే 17వ విడత సామాజిక తనిఖీ లో భాగంగా వెల్లడైనా అంశాలను డిఆర్ పీలు ఉన్నతధికారులు, ప్రజా ప్రతినిధుల ఎదుట చదివి వినిపించేందుకు 12న ప్రజా వేదిక కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ ఆజాద్, ఏపీఓ ఓబుళప్ప తెలిపారు. ఈ ప్రజా వేదిక కార్యక్రమానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూలీలు పాల్గొనాలన్నారు.

## అంగన్‌వాడీలకు అండగా సిపిఐ నాయకురాలు..



మడకశిర మేజర్ న్యూస్ : దీర్ఘకాలికంగా అంగన్ వాడీలు ఎదు ర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోరుతు చేపడుతున్న సమ్మే కు సిపిఐ తాలుకా నాయకురాలు పవిత్ర అండగా నిలుస్తు వస్తున్నా రు. ఈనేపథ్యంలో బురవారం నాడు నియోజక వర్గ వ్యాప్తంగా వుంటున్న అంగన్ వాడీలు డిమాండ్ల సాధనలో భాగంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంకు రాష్ట్ర అధి నాయకత్వం పిలుపుతో బయలు దేరి వెళ్ళారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వెంటబడి మరి మార్గమధ్యలోనే అడ్డుకొని అంగన్ వాడీలందరిని స్టేషన్ కు తరలిం చారు. సమాచారం అందుకున్న సిపిఐ నియోజక వర్గ నాయకురాలు పవిత్ర ,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ లు సర్కిల్ అధికారి సురేష్ బాబు తో సామరస్యంగా చర్చించి అదుపులో తీసుకున్న అంగన్వాడీలను వారి వారి ఇండ్లకు పంపించేలా చొరవ తీసుకున్నారు.

# న్యాయం చేయండి..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని శ్రీ భక్త కనకదాస కళ్యాణ మండపంలో జరిగే శుభ కార్యక్రమాలకు లైటింగ్, సౌండ్ సిస్టమ్‌ను నిర్వహించేందుకు నేను అగ్రిమెంట్ తీసుకుని నిర్వహిస్తున్నానని, ప్రస్తుతం కురుబ సంఘం నాయకుల వర్గాలు విడిపోయి నా అగ్రిమెంట్ గడువు ముగియముందే నన్ను తొలగించి నా పొట్ట కొట్టారని, నాకు న్యాయం చేయాలని కురుబ సుధాకర్ కోరారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో అగ్రిమెంట్ ప్రకారం ప్రతి శుభ కార్యాక్రమానికి మాట్లాడుకున్న అమౌంట్‌లో 25శాతం కళ్యాణమండంపకు చెల్లిస్తూ వచ్చానన్నారు. అయితే ప్రస్తుతం కొందరు రాజకీయ అండదండలతో కళ్యాణ మండపాన్ని స్వాధీనం చేసుకోవడానికి ఇటివల వేలం నిర్వహించి రూ. 22,50,000లకు కళ్యాణ మండపాన్ని దక్కించుకున్నామని, నిన్ను తొలగించామని వెళ్లిపోవాలని దుర్బషలాడారన్నారు. ప్రస్తుతం కళ్యాణమండపం లైటింగ్, సౌండ్ సిస్టమ్‌ను నిర్వహణ పనిని ముస్లిం వ్యక్తికి అప్పగించి, కురుబ కులానికి చెందిన నాకు అన్యాయం చేశారని, నాకు న్యాయం జరగకపోతే ఈనెల 7న గుత్తి రోడ్డులోని భక్త కనకదాసు విగ్రహం వద్ద ధర్నా చేపడతానని తెలిపారు.



## ఇజితెమా ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే...



కదిరి, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండల కేంద్రం సమీపాన రెండు రోజులుగా ఇ జితిమా ముస్లిం పెద్ద ఎత్తున నిర్వహిస్తు న్నారు. బుధవారం సాయంత్రం కదిరి శాసన సభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి ఇజితి మా ప్రార్థనలో పాల్గొ న్నారు. ఇజితిమా నందు ప్రభుత్వం తరపున చేపట్టిన ఏర్పాట్లలో ఏవైనా లోపాలు ఉన్నాయో అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన లలో పాల్గొని, ప్రార్థన లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో లాడ్జిలు, డాబాలు, హోటళ్లలో పోలీసుల దాడులు

### – జిల్లా ఎస్పీ ఆదేశాలతో పలు చోట్ల తనిఖీలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని లాడ్జిలు మరియు డాబాలు, హోటళ్లలో ఆయా పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం వినియోగించకుం డా తనిఖీలు చేపట్టారు. అక్రమ మద్యం నియంత్రణ , ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న డాబాలు, హోటళ్లలో చెకింగ్స్ కొనసాగుతోన్నాయి. హోటళ్లు, డాబాల్లో మద్యం విక్రయించడం, అనుమతించడం మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేధం. ఈనేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా డాబాల్లో మద్యం వినియోగానికి అనుమతి లేకుండా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు. ప్రతీ డాబా, హోటల్ ను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ప్రధానంగా జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్న డాబాలపై దాడులు కొనసాగాయి. అదేవిధంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాల్సిందే



రాయదుర్గం టౌన్ న్యూస్ :18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ కరుణ కుమారి తెలిపారు . రాయదుర్గం టౌన్ లోని ఎమ్మార్వో ఆఫీసులో సెక్టోరియల్ ఆఫీసర్స్ తో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ జనవరిలో ఓటర్ జాబితా ప్రకటిస్తున్నందున 18 ప్రతి ఒక్కరికి ఇందులో భాగస్వాముల ఏవిధంగా కృషి చేయాలని . సూచించారు సెక్టోరియల్ అధికారులు ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి తాగునీరు కరెంటు ఇంటర్నెట్ సదుపాయం ఉందా లేదా అని ఆరా చేయాలని సూచించారు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటు వేసే విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు ఇప్పటివరకు వచ్చిన క్లైమ్లను వెంటనే పరిష్కరించి సమస్యలను రాకుండా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు ఓబులేషు ప్రజా కూలి శ్రీనివాసులు బ్రహ్మయ్య బాల ఈశ్వర్ ఎలక్షన్ సూపర్డెంట్ రామాంజనేయులు ఎన్నికల డిప్యూటీ తాసిల్దారు సుజాత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ సింహ గర్జన పోస్టర్లు విడుదల

### – బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలి: డాక రాజు

తాడిపత్రి మేజర్ న్యూస్: అనంతపురం పట్టణంలోని రుద్రంపేట బైపాస్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు ఈనెల 10వ తేదీన బుధవారం భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అధ్యక్షత నిర్వహించే రాయలసీమ సింహ గర్జన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సభకు సంబంధించిన పోస్టర్లను తాడపత్రి పట్టణంలోని బీసీవై పార్టీ సమన్వయ సారధి డాక రాజు ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే భారీ బహిరంగ సభకు బీసీవై పార్టీ బలోపేతానికి బీసీవై నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనారిటీ నాయకులు, పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దిరాజు యాదవ్ ,సుగుణమ్మ, రవి నాథ్, నాగేంద్ర, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## సత్యసాయి జిల్లా కేంద్రంలో కదం తొక్కిన అంగన్వాడీలు

### – ఐదు గంటలపాటు కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయింపు – స్తంభించిన రాకపోకలు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు సత్యసాయి జిల్లా కేంద్రంలో కదం తొక్కారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 22 రోజుల నుంచి ఆయా కేంద్రాలలో ఆందోళనలు నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో కదం తొక్కారు. పట్టణంలోని గణేష్ కూడలి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో వేలాదిమంది అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గణేష్ కూడలి వద్ద ర్యాలీని అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నం చేయగా వేల సంఖ్యలో ఉన్న మహిళలు పదుల సంఖ్యలో ఉన్న పోలీసులను నెట్టుకొని కలెక్టర్ కార్యాలయం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రోప్ లతో ర్యాలీని అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నించినప్పటికీ వేల సంఖ్యలో ఉన్న మహిళలను అడ్డుకోవడం వారి వల్ల కాలేదు. గణేష్ కూడలి నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించిన ర్యాలీ హోరెత్తించింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనలు నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. అంగన్వాడి కార్యకర్తలు దాదాపు 5 గంటల పాటు కలెక్టర్ కార్యాలయం ఎదుట రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగడంతో ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. వేల సంఖ్యలో వచ్చిన అంగన్వాడీ కార్యకర్తలను అదుపు చేయలేక పోలీసులు ఒక దశలో చేతులెత్తేశారు. సత్యసాయి జిల్లా డిఆర్ఓ కొండయ్య కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న వారి వద్దకు వచ్చి మి సమస్యలను పేపర్ రూపంలో తనకు ఇస్తే కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన అంగన్వాడి నాయకురాలు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇప్పటికే తమ సమస్యలపై విన్నవించడం జరిగిందని, సమస్యలను పరిష్కరించకుండా 5వ తేదీ లోపు విధులకు హాజరు కాకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించడం సరైనది కాదని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ తెలపాలని వారు పేర్కొంటూ ఆందోళన నిర్వహించారు.

## బాలికలను వేధిస్తున్న గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలి

### – కలెక్టరేట్లో డిఆర్ఓ చాంబర్ ఎదుట ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు బైఠాయింపు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : విద్య,బుద్ధులు నేర్పాల్సిన గురువు ఆకతాయిల ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్వో గాయత్రీ దేవి ఛాంబర్ ముందు జేఏసీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అర్జె నాయక్ పైచర్యలు తీసుకోవాలని కింద కూర్చొని నిరసన తెలియజేశారు. ప్రిన్సిపల్ అర్జే నాయక్ నవోదయ కాలనీలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలోని విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ మానసికంగా వేధించడం జరుగుతుందని వాపోయారు. ఇదే విషయాన్ని పలుదపాలుగా డీటీ డబ్ల్యూఓ,డిఆర్వో, జిల్లా కలెక్టర్ కు ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థినిలు సిబ్బంది మొరపెట్టుకోవడం జరిగిందన్నారు. కలెక్టర్ స్పందించి గురుకులానికి ప్రిన్సిపాల్ ను సరెండర్ చేయడం జరిగిందన్నారు. గురుకులంలో తనకున్న పలుకుబడితో ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ కె తెలియకుండా అదే చోటకి ఆర్డర్ కాపీ తెచ్చుకోవడం అంటే ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చన్నారు. పాఠశాలలోని సిబ్బందిని సైతం వెకిలి చేష్టలతో బాధ కలిగేటట్లు మాట్లాడినారని సిబ్బంది కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రిన్సిపాల్ అర్జె నాయక్ హాస్టల్ వార్డెన్ అనురాధను పిఈటి లిజి కుమారిని మహిళలనే గౌరవం లేకుండా ఇష్టానుసారం మాట్లాడుతూ వేధించే వారిని తెలిపారు. పీఈటి లీజి కుమారిని ఏమాత్రం సంబంధం లేకపోయినా సూటిపోటి మాటలతో వేధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ప్రిన్సిపాల్ అర్జె నాయక్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరు ఎన్ని చేసినా నన్ను ఎవరు ఏమి చేయలేరని విద్యార్థినులను సిబ్బందిని బెదిరిస్తూ గురుకులంలో ఉన్నత అధికారులంతా నా వైపే ఉన్నారని అహంతో బెదిరించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే తిరిగి ఇక్కడే ఉద్యోగం తెచ్చుకున్నాను మీరే చూడండి అని ఎగతాళిగా మాట్లాడుతూ ఛాలెంజ్ చేస్తున్నాడని వాపోయారు. వెంటనే ఆర్జేనాయక్ ను సస్పెండ్ చేయాలని కోరగా డిఆర్ఓ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రిన్సిపల్ జాయినింగ్ ను ఆపేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించా మన్నారు. ప్రిన్సిపల్ అర్జే నాయక్ అలాగే కొనసాగితే మాత్రం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కావేటి ఉమామహేశ్వరి, సాకే గోవిందు,ముత్యాలమ్మ. బీసీ నాయకులు ఈశ్వరయ్య. జేఏసీ నాయకులు రామకృష్ణ, నారాయణస్వామి, మురళి, సాయికుమార్ఓ, బులేసు, బాధితురాలు లిజీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని పల్లవి మండల సమాఖ్య కార్యాలయం నందు లక్పతి దిది (మహిళా లక్షాధికారి) అనే అంశంపై గ్రామ సంఘాల సహాయ కులు సిబ్బందికి ఒక్కరోజు ఓరియం టేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో మహిళా సంఘాలలో ఉన్న ప్రతి సభ్యురాలని లక్ష్యాధి కారిగా చేయడ మనే అంశంపై అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వా సంక్షేమ కార్యక్రమా లను మహిళా సంఘ సభ్యులు అందరూ సద్వినియోగం చేసు కుంటూ తప్పనిసరిగా ప్రతి సభ్యురాలు కనీసం రెండు నుంచి మూడు సుస్థిర జీవనో పాధి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకో వాలని అందుకు అవసరమైన శిక్షణలు, మద్దతు, నిధులను మహిళా సంఘాలు, గ్రామ సమాఖ్యల ద్వారా సమకూ ర్చుకొని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకో వాలని అందుకు అవసరమైన అవగా హన కార్యక్రమాలను అన్ని గ్రామ సంఘా లలో ఏర్పాటు చేయా లని తెలియజే యసారు. ఈ కార్యక్ర మంలో మహిళా సంఘాలలో ఉన్న సభ్యులలో ఇప్ప టివరకు లక్షాధికారి కానటువంటి మహిళలను గుర్తించి వారికి జీవనోపాధి ప్రణాళి కలను తయారు చేయించి ప్రభుత్వ పథకాలను అనుసం ధానం చేసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి మదింపు చేసి రానున్న రెండు సంవత్సరాలలో అందరినీ మహిళ లక్షాధికారులుగా చేయాలనే అంశం పైన అవగాహన కల్పించ డమైనది. ఈ కార్యక్రమంలో టిఓటి ఏపిఎం లు రమణప్ప , వెంకట నారాయణ, తేలు సీసీలు మునెప్ప, వెంకటరమణ, వేణు గోపాల్,హేమ భూషణ, శ్రీనివాసులు, ఏం ఎస్ఏ లక్ష్మి, గ్రామ సంఘాలు హాజరు కావడం జరిగింది.



## ఇజితెమా ప్రార్థనలలో పాల్గొన్న తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట

కదిరి, మేజర్‌న్యూస్ : గాండ్లపెంట మండల కేంద్ర సమీపంలో వేలాది మంది ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న ఇజితిమా ప్రార్థనలలో కదిరి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## కోడి పందెం జూదంపై దాడి.. 7 మంది అరెస్ట్

తనకల్లు, మేజర్‌న్యూస్ : మండలం లోని బండకాడపల్లి గ్రామ శివారులోని మర్రిమాను గుంత వద్దకోడిపందెం ఆడుతున్నట్లు ఎస్ఐ రాజశేఖర్‌కు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో రెండు కోడి పుంజులను, 5 కోడి కత్తులను,రూ. 7,330నగదుతో పాటు 7 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా 8ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏపిఎస్ డబ్ల్యూటీఎ క్యాలెండర్ ఆవిష్కరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం, సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ సావిత్రి బాయి పూలే మహిళ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి విజయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగాడి శోభామని ఆధ్వర్యంలో తయారుచేసిన నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ బుధవారము అనంతపురం డీఈవో వి. నాగరాజు ఆవిష్కరించారు. మహిళా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డీఈఓ ను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. అలాగే డీఈఓ కు పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భవాని, పామిడి మండల అధ్యక్షురాలు రామ తులసి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులపై చిన్న చూపు ఎందుకు? : కాంగ్రెస్ నాయకులు



తాడిపత్రి మేజర్ న్యూస్: న్యాయమైన డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న పారిశుద్ధ కార్మికుల సమ్మె బుధవారంతో 9 వా రోజుకు చేరుకుంది. తాడిపత్రి పట్టణంలోని పాట మున్సిపల్ ఆఫీస్ దగ్గర పారిశుద్ధ కార్మికులు చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ అధ్యక్షులు మెహతార్ పైజుల్ల మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం చెప్పిన విధంగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పరిస్థితి కార్మికులు లేని లోటు పట్టణంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్నామన్నారు. అసలు పారిశుధ్య కార్మికులపై ఎందుకు ఇంత చిన్నచూపు అని మండిపడ్డారు.ఈ సమస్యలు పరిష్కరించేంత వరకు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు జిల్లా మైనార్టీ అధ్యక్షులు మేహత్తర్ ఫైజుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు మనియార్ గౌస్ పీర్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ భాషా ఖాద్రీ,జిల్లా ప్రధాన కార్యదర్శి . సైఫుల్లా జిల్లా కార్యదర్శ%దీ%. కృష్ణ సాయి, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శ. బాషా సేవాదళ్ అధ్యక్షులు మహబూబ్ బాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్, ఖాజా , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

నల్లమాడ ,మేజర్ న్యూస్ : మహిళా లోకానికి మొదట విద్య నేర్పించిన వీరవనిత సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నల్లమాడలో డాక్టర్ నాగభూషణ నాయు డు క్లినిక్ లో ఆ పార్టీ నాయకులు ఆధ్వ ర్యంలో నిర్వహిం చారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు, ఆర్. చాంప్లా నాయక్, మాజీ డీలర్ శంకర, బాబావలి, మంజునా థ్ రెడ్డి, అగ్గి రాముడు, నరసింహులు, రాము, మహేష్ ,జనసేన బి. కే. రమణ ఉన్నారు.



# వాస్తవాలను ప్రచురిస్తున్న సూర్య పత్రికకు అభినందనలు

### – సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరణలో ఎంపీడీఓ





**నల్లచెరువు, మేజర్‌న్యూస్ :** ప్రతి రోజూ నిజాలను, వాస్తవాలను ప్రచురిస్తూ సూర్య దినప్రతిక ప్రజల మన్ననలను పొందుతోందని ఎంపీడీఓశకుంతల, ఏపీఓ మంజుల పేర్కొన్నారు. బుధవారం మండ ల కేంద్రంలోని ఎంపీడీఓ, ఏపీఓలు 2024 సంవత్సర నూతన సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, ఏపీఓలు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సంఘటనలను ప్రచురితం చేస్తూ ప్రజల మనసును సూర్య దినపత్రిక గెలుచుకొందని తెలిపారు. అలాగేప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని తెలియజేయడం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రచురితం చేయడం, అధికారు లుగా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నల్లచెరువు మండల పాత్రికేయుడు రొద్దం విజయ్‌రెడ్డి, ఏఓ రామక్రిష్ణ, సీనియర్ అసిస్టెంట్ షామీర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, టైపిస్టు శ్రీనివాసులు, ఈసీ బాలునాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు అనుసూయమ్మ, గంగాధర్, జహీర్, హిమకర్, పంచాయతీ కార్యదర్శులు నాగేంద్రరెడ్డి, గోపి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సమ్మెలో పాల్గొంటే నోటీసులు ఇస్తారా?

బుక్కపట్నం మేజర్ న్యూస్ : విద్యాశాఖ సమగ్రశిక్ష పరిధిలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులు తమ డిమాండ్ల ను పరిష్కరించాలని గత 15రోజుల నుండి సమ్మె చేస్తున్నాము. అయితే అధికారులు , ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించకపోగా .. సమ్మెలో పాల్గొనే వారికీ షోకాజ్ నోటీసులు ఇవ్వడం దారుణం . అధికారుల నిరంకుశ వైఖరికి నిరసన జిల్లాలో పనిచేస్తున్న కేజీబీవీ ఉద్యోగులు పెద్ద ఎత్తున బుక్కపట్నం లోని సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయానికి చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టాము . ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరి వీడక పోతే ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేస్తామన్నారు. ఈ ఆందోళనలో యూ టి ఆఫ్ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారులు ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరి విడనాడి ఇప్పటికైనా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు . అలాగే ఉద్యోగులను బెదిరిస్తే ఉపాధ్యాయ సంఘాలు చూస్తూ ఉరుకోము అని ఉపాధ్యాయ సంఘాలు అన్ని ఏకమై సమగ్రశిక్ష ఉద్యోగుల కోసం అన్ని రకాల పోరాటాలు చేస్తామన్నారు. ఆతరువాత నోటీసులు అందిన వాళ్ళు కార్యాలయ పర్యవేక్షకులు జగదీష్ కు షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను అందజేశారు. ఈ ఆందోళనలో ఏపి టీ ఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి , యూ టి ఎఫ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ , జే ఏ సి జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, కార్యదర్సులు నాగరాజు ,రాధిక , రూపారాణి , ప్రసాద్, శ్రీనివాసులు , హరిప్రసాద్ పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం కాలయాపన

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :
మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం సమ్మె ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 4 సం,లుగా పోరాటం చేస్తోంటే పట్టించుకోకుండా సమ్మె నోటీసు ఇచ్చిన తరువాత చర్చలకు పిలిచారన్నారు,మంత్రుల కమిటీ సెక్రటరేట్ నందు సంఘాల నాయకులతో చర్చలు జరిపినా పురోగతి లేదని ప్రభుత్వం కార్మికుల పట్ల చాలా మొండి వైఖిరి అవలంబిస్తున్నారన్నారు, మంత్రులు మున్సిపల్ వర్కర్స్ సంఘాల నాయకులతో చర్చలు మాత్రమే జరుపుతున్నారు కానీ సమస్యలు పరిష్కరించడంలో చొరవచూపకపోవడం దుర్మార్గం అన్నారు. పర్మినెంట్ అంశం సాధ్యం కాదని సజ్జల చెపుతున్నారని అలాంటప్పుడు పాదయాత్ర లో ,అసెంబ్లీ లో ఎందుకు ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారని ప్రశ్నించారు.పెరుగుతున్న ధరలు అనుగుణంగా వేతనాలు పెరగక పోతే ఎలా బతకాలని నెలకు రూ. 15 వేల వేతనం దేనికి సరిపోతాయా తెలిపాలన్నారు.మున్సిపల్ కార్మికులకు పెంచితే అప్కోస్ లోని అవుట్సోర్సింగ్ కార్మికులకు అందరికి పెంచలనీ సజ్జల చెప్పడం సరైంది కాదన్నారు.పని భారం తగ్గించాలని , సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు.లేనిపక్షంలో వచ్చే ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తామన్నారు. ఇంజనీరింగ్ విభాగ సిబ్బందికి,స్కూల్ స్వీపర్లకు,వాచ్మెన్లకు టాయిలెట్ వర్కర్లకు, డ్రైవర్లకు స్కిల్డ్, హై స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలన్నారు, ప్రభుత్వ సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,నాయకులు వేణు, నాగరాజు, నాగేంద్ర బాబు, శివకృష్ణ, తిరుమలయ్య, ఎర్రప్ప, దేవమ్మ, కాంతమ్మ, శంకర్,అసేన్,కుళ్ళాయప్ప పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసైనికులు పనిచేయాలి..

### – జనసేన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి జనసైనికుడు కష్టపడి పనిచేయాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ పిలుపునిచ్చారు. బుధవారము జనసేన పార్టీ నగర కార్యదర్శిలు లాల్ స్వామి, వల్లంశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో నారాయణపురం పంచాయతీ తపోవనం సర్కిల్ లో జనసేన పార్టీ కార్యాలయంను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్‌హాజరై ప్రారంభించారు. జనసైనికులకు క్రియాశీలక కిట్లను పంపిణి చేశారు. టిసి వరుణ్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసైనికులుగా మనమందరం కలిసి పని చేద్దామని పిలుపుని చ్చారు. జనసేన పార్టీని బూత్ లెవెల్ లో బలోపేతం చేద్దామన్నారు. స్థానిక సమస్యలపై స్థానిక నాయకత్వం ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నగర అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావు సభ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శిలు పత్తి చంద్రశేఖర్, కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సంజీవ రాయుడు, కిరణ్ కుమార్, సిద్ధూ, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు చక్రపాణి,






## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

### - వైఎస్సార్సీపీ సమన్వయకర్త దీపిక

లేపాక్షి మేజర్ న్యూస్:-రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ మరోసారి ఆశ్వీర్వాదించాలని హిందూపురం నియోజకవర్గం వైఎస్సార్సీపీ సమన్వయకర్త టి.ఎన్.దీపికా పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక గ్రామ సచివాయం 1,2 నందు వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవా ల కార్యక్రమంకు ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అవ్వతాతలకు మనడిగా, ఒంటరి మహి ళలు, వితంతువులు, దివ్యాంగులకు,అన్నగా, తమ్ముడిగా చేనేత, కల్లుగీత,మత్స్య, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్థులకు శేయోభిలాషిగా జగన్మోహన్రెడ్డి నిలిచారన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు క్రమంగా రూ.3 వేలుకు పెంచుకుంటు పోతామని ఇచ్చిన హామిని సంపూర్ణంగా నెరవేర్చి విశ్వనీయత చాటుకున్నారని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదినారాయణ, జెడ్పిటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపిలు అంజినరెడ్డి, నీలావతి, మండల కన్వీనర్ నారాయణస్వామి, కోఆప్షన్ సభ్యులు బషీర్, అగ్రిబోర్డు చైర్మన్ ప్రబాకర్ గౌడ్, స్థానిక నాయకులు ఇర్ఫాన్, నిస్సార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో మరో కోవిడ్ కేసు నమోదు

### - నార్పల వాసికి పాజిటివ్

### - సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన కరోనా మరోసారి తిరగబెడుతుండడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. తాజాగా అనంత జిల్లాలోని నార్పల లో మరో కేసు నమోదు కావడం కలవరానికి గురిచేస్తుంది. తాజాగా 25 శాంపిల్స్ పరీక్షించగా నార్పలకు చెందిన ఒక వ్యక్తికి పాజిటివ్ గా నమోదైనట్లు సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రజలు కోవిడ్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## పురుగు మందుల దుకాణాల తనిఖీ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో అనుమతులు లేని 503లీటర్లు అయిన 63,515 రూపాయలు విలువ చేసే వివిధ రకాల పురుగుల మందుల అమ్మకాలను నిలిపివేసినట్లు మండల ప్రత్యేకాధి తాడిపత్రి కారి, ఏడీఏ చంగల్రాయుడు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని పురుగు మందుల దుకాణాలను స్థానిక ఏవో స్వాతి కలిసి తనిఖీ చేశారు. దుకాణాల్లోని ఎరువులు, పురుగుల మందుల నిల్వలు, వాటి ఇన్వాయిస్లు, బిల్లులు, స్టాక్, సేల్ రిజిస్టర్, ధరల పట్టిక, ఫామ్ - ఓ తదితరాలను పరిశీలించారు. అనంతరం ఏడీఏ చంగల్రాయుడు మాట్లాడుతూ రైతులు దుకాణాల్లో ఎరువులు, పురుగుల మందులు ఏవీ కొన్నా తప్పక రసీదులు తీసుకోవాలని సూచించారు. రసీదులు ఇవ్వని దుకాణదారుల వివరాలను స్థానిక వ్యవసాయాధికారికి తెలియజేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేడే బెలుగుప్పలో పింఛన్ పంపిణీ కార్యక్రమం

### - హాజరు కానున్న నియోజకవర్గ ఇంచార్జ్ వై విశ్వేశ్వరరెడ్డి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల కేంద్రంలో గురువారం ఉదయం 10గంటలకు వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమం ఎంపిడివో మండల కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్టు ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చన్న, జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ శివలింగప్ప, సర్పంచ్ సాలిబాయి తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. ఈ నెల నుంచి ప్రభుత్వం లబ్ధిదారులకు పింఛన్ ను రూ.3వేలకు పెంచి ఇస్తుందని, ఈ పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులు, వైస్సార్సీపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

## పుట్టపర్తిలో వైకాపా విజయం సాధించడం అసాధ్యం..

**- రాజకీయాలను ఎమ్మెల్యే కార్పొరేట్ స్థాయిలో నడిపాడు...**
**- శ్రీధర్ రెడ్డికి టికెట్ కేటాయిస్తే రాజకీయ సన్యాసం**
**- వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లోచర్ల విజయభాస్కర్ రెడ్డి**



పుట్టపర్తి మేజర్ న్యూస్: రాబోవు శాసనసభ ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం అసాధ్యమని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లోచర్ల విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి రాజకీయాలను కార్పొరేట్ స్థాయిలో నడిపాడని, శ్రీధర్ రెడ్డి ప్రవర్తన మూలంగా నియోజకవర్గం లోని వైకాపా నాయకులు రాజకీయాల నుంచి దూరమవుతున్నా రన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తిలో మరోసారి విజయం సాధిస్తుందనే నమ్మకం తనకు లేదన్నారు. వైకాపా అధిష్టానం నియోజవర్గంలోని దిగువ స్థాయిలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేక పోతున్నారని, వాస్తవాలు ఏమిటి, ఏ అభ్యర్థి అయితే విజయం సాధించగలుగుతాం అనే సమాచారాన్ని కూడా తీసుకోవడం లేదన్నారు. నియోజవర్గంలో పాముదుర్తి ఇంద్రజిత్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి, కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, నాగేంద్ర కుమార్ రెడ్డి తదితరులు వచ్చే ఎన్నికలలో టికెట్ కావాలని కోరుతున్నారని, ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వారందరినీ విస్మరించి ఏకపక్షంగా టికెట్ తనదే అని భావిస్తున్నారని, వారి సహకారం లేకుండా శ్రీధర్ రెడ్డి వచ్చే ఎన్నికలలో ఎలా పోరాటం చేస్తారని ప్రశ్నించారు. వైకాపాఅధిష్టానం అందరినీ ఏకతాటిపైకి తెచ్చి కలసి పనిచేయాలని చెప్పే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. వచ్చే ఎన్నికలలో 50 వేల మెజారిటీ వస్తుందని పేర్కొంటూ ప్రజలలో తిరగడం అతి విశ్వాసంతో కూడుకున్నదని, ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అంటే తనకు వ్యక్తిగత వ్యతిరేక భావన లేదన్నారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని సర్వేలు పుట్టపర్తి నియోజకవర్గం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడం అసాధ్యమని చెప్పాయని, సర్వేని గమనించి అధిష్టానం పెద్దలు గాని, నియోజకవర్గ నేతలు గాని దిగువ శ్రేణి నేతలతో చర్చించకపోవడం శోచనీయమన్నారు.

ప్రస్తుతం వైకాపా నాయకులు ప్రాణం లేని కొయ్య బొమ్మల్లాగా తిరుగుతున్నా రని, 2018లో వైకాపా నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేశారని ప్రస్తుతం ఆ ఉత్సాహం నాయకులలో కార్యకర్తల్లో కనిపించలేదన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో వైకాపాకు గడ్డు పరిస్థితి నెలకొన్నదని అధిష్టానం పెద్దలు గమనించి సరిదిద్దాలన్నారు. వచ్చే ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా శ్రీధర్ రెడ్డికి టికెట్ కేటాయిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు.

## బైజుస్‌తో ఒప్పందాన్ని రద్దు చేయాలి

### - ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బైజుస్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని నగరంలో బైజ్యూస్ కార్యాలయం దగ్గర బుధవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ కుమార్ సంతోష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు, కార్యదర్శి రమణయ్య కుల్లాయి స్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిదో తరగతి విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా ట్యాబ్ లను పంపిణీ చేస్తుందన్నారు. ట్యాబ్ లను పంపిణీ చేయడానికి రూ.3500 కోట్ల బైజూస్ సంస్థ కి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు . విద్యార్థులకు తరగతులు అర్థం కానప్పుడు డౌట్స్ క్లారిఫై చేసుకోవడానికి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికే బైజూస్ మీద మనీ లాండరింగ్ కేసులు కూడా నమోదు అయి ఉన్నాయి. 9200 కోట్ల రూపాయలు ఇతర దేశాలకి మనీలాండరింగ్ చేశారు. అటువంటి సంస్థ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం చాలా దుర్మార్గం. ట్యాబుల పేరుతో కోట్లాది రూపాయలు ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నది. విద్యార్థుల బలహీనతను ఆసరా చేసుకొని భారీ దోపిడీ జరుగుతుందన్నారు బైజుస్ కంపెనీ 3,500 కోట్లు దోచి పెట్టారని విమర్శించారు. బైజుస్ కంపెనీ బజాజ్ ఫైనాన్స్ తో ఒప్పందం కుదుర్చుకొని ప్రజల నుంచి భారీగా దోచుకుంటున్నారు. ముఖ్యమంత్రి అధికారులు బైజూస్ తో లాలూచీ పడడంతో ఈ సాధ్యమైందన్నారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తూ, తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్న, బైజుస్ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బరేర్స్ వెంకట్ నాయక్, ఆంజనేయులు ,వంశీ ,ఏఐవైఎఫ్ నాయకులు లిఖిల్, శ్రీకాంత్, చాంద్ బాషా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికడదాం - ఆడబిడ్డలని కాపాడదాం

శెట్టూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలో స్తానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఆర్.డి.టి, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "బాలల హక్కుల పరిరక్షణ అందరి భాద్యత' అనే కార్యక్రమం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయము ఎస్ఓ రూపశ్రీ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా చిన్నారులకు లఘుచిత్రాలు మరియు చిన్నారుల నాటికల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి ( బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, మంచి మరియు చెడు స్పర్శల ) అనే విషయాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల వైద్యాదికారిని ఆసియా, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ జ్యోతిలక్ష్మి, మరియు పద్మజ హజరయ్యారు. అనంతరం ఆర్‌డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు,బాలలపై లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను మరియు వారికున్న హక్కులను ( జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు మరియు భాగస్వామ్యపు హక్కు ) కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలియజేశారు. అందులో బాగాగంగా ఆర్ డి టి సంస్థ కర్ణాటక సరిహద్దు మండలాల్లో ప్రభుత్వ శాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా గ్రామ స్థాయిలో మరియు పాఠశాల, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో ముఖ్యంగా బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, మంచి స్పర్శ మరియు చెడు స్పర్శ వలన కలిగే అనర్థాలను లఘు చిత్రాల ద్వారా తల్లిదండ్రులకు మరియు చిన్నారులకు అర్థమైయ్యే విదంగా అవగాహన కల్పిస్తున్నామని కాబట్టి అమ్మాయిలు తల్లిదండ్రులకు నమ్మకాన్ని ఇస్తూ చదువు మీద దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని తెలియజేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100 మరియు 112లకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తూ ప్రభుత్వము మరియు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పని చేసినపుడే బాల్య వివాహ వ్యవస్థను రూపు మాపవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పద్మజ, జ్యోతి లక్ష్మి, వైద్య సిబ్బంది కమలమ్మ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, కృష్ణవేణి, ఆర్‌డిటి కౌన్సిలర్ నారాయణమ్మ మరియు చిన్నారులు పాల్గొన్నారు.



# కొండను తవ్వి ఎలుకను పట్టిన సోషల్ ఆడిట్..

**– మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు చేతిలో సోషల్ ఆడిట్ అధికారులు**

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద బుధవారం సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందుకు పిడి వేణుగోపాల్ రెడ్డి, అడిషనల్ పిఏ సుధాకర్, రమణ, ఏపీపీ వెంకటరత్నంతో పాటు ఎంపీడీవో లక్ష్మీనారాయణ మండల అధికారులు హాజరయ్యారు. 2023-2024 సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహణపై మండలంలోని పలు గ్రామాల్లో సోషల్ ఆడిట్ అధికారులు విస్తృతంగా సోషల్ ఆడిట్ నిర్వహించారు. అయితే అధికారుల నిర్వహించారా పిల్ల అసిస్టెంట్ చెప్తే రాసుకున్నారా ఇంకా అవినీతి ఎక్కడ బయటపడుతుంది. వారికి కేవలం 12 900 రూపాయలు అవినీతి కనిపించింది. వీటిని ప్రజల ముందర వివరించడం దయ్యాలు వేదాలు వర్ణించినట్లుగా ఉంది ఏదేమైనా మండలంలో అవినీతి జరుగుతుందని అధికారులకు తెలుసు, ఇదంతా ఒకపక్క అయితే వీరికి అవినీతి పక్క సమాచారం తెలిసిన కూడా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సోషల్ ఆర్డిటి అధికారులకు ఏమైనా సొమ్ము ముట్టిందా అంటూ అనుమానాలు లేకపోలేదు.



ముఖ్యంగా మండల పరిధిలోని ఈరన్న పల్లె గ్రామం నుంచి కమలపాడు వరకు మొక్కలు నాటే కార్యక్రమం జాతీయ ఉపాధి పథకం కింద నిర్వహించి గుంతలు తవ్వి వాటిలో మొక్కలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. ఈ గుంతలు సోషల్ ఆర్డిటి అధికారులకు కనిపించలేదా అంటూ మండలంలోని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు వచ్చారు, చదివారు, వినిపించారు. ఇటు ప్రతిపక్షం కానీ ఎవరే కానీ ఈ అవినీతిపై ప్రశ్నించకపోవడంతో ప్రశ్నార్థంగా మారింది. ఏది ఏదేమైనా వీరన్న పల్లె నుంచి కమలపాడు రోడ్డు వరకు గుంతలు తవ్వారు చెట్లు మరిచారు. పర్యావరణాన్ని కాపాడుదాం అంటున్న అధికారులు నాయకులు ఎక్కడ పడితే అక్కడ చెప్తున్నారు తప్ప మొక్కలు నాటలేదు, పనులు చేయలేదు. వీటిపై ఫిల్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు టిఏలు ఏపీవోలు వివరణ కోరితే ప్రస్తుతం వర్షాకాలం పరిస్థితి ప్రభావం తో వర్షాలు రావడం లేదని మొక్కలు నాటిన బతకమని అలాంటప్పుడు మొక్కలు చనిపోతే పాపం మనకే కదా అంటూ బుకాయింపు మొదలుపెట్టారు ఇలా చేస్తే పర్యావరణాన్ని అధికారులు కాపాడుతారా తూతూ మంత్రంగా సోషల్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించడం బుధవారం మండల కేంద్రంలో సోషల్ ఆడిట్ అధికారులు మండలంలోని వారికి ఒక కొత్త సినిమా చూపించి వెళ్లారు. అధికార పార్టీ నాయకులతో సోషల్ ఆడిట్ అధికారులు కుమ్మక్కై ఉండవచ్చు అన్న నినాదాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ ఆడిట్ అధికారులు యాడికి మండల కేంద్రంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల చేతిలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ఇప్పటికైనా మరోసారి సోషల్ ఆడిట్ నిర్వహించి అవినీతిపై చర్యలు తీసుకోని ప్రజాధనాన్ని వృధా చేయకుండా చూడాల్సిన బాధ్యత సోషల్ ఆడిటర్ అధికారులపై ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు.